నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
ఆదివారం 4 జూన్ 2023
1

సివిల్ ర్యాంకర్ సాయి ఆశ్రిత్‌కు సీపీఎం నాయకుల అభినందన



నవతెలంగాణ-హన్మకొండ

ప్రతిష్టాత్మకమైన సివిల్స్‌లోఅత్యుత్తమ ప్రతిభ కబరిచి ర్యాంక్ సాధించిన శాఖమూరి సాయి ఆశ్రిత్‌ను సీపీఎం నాయకుల ధరావత్ భానునాయక్, లావుడియా తిరుపతి, రంగయ్య గణేష్, తిరుపతి, హరి మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందించి అభినందించారు. వెనుకబడి న సామాజికవర్గం నుండి ఒక పారిశ్రామికవేత్త శాఖమూరి అ మర్ రెండవకుమారుడు ఆశ్రిత్ సివిల్లో 40 ర్యాంక్‌తో ఘన విజయం సాధించినందుకు సాయిఆశ్రిత్ తల్లి తండ్రులను కూ డా అభినందించారు.

చెరువులను పరిరక్షించాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-వరంగల్

బల్దియ పది పరిధిలోని పలు చెరువులను పరిరక్షించాలని చిన్న వడ్డేపల్లి అక్రమన ఏరియాలో పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమల్ల లక్ష్మణ్ అన్నారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో చెరువులోని గుర్రపు డెక్క తొలగించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని చిన్న వడ్డే పల్లి ఆక్రమణ ఏరియాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెరుమల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ నెల 5 పర్యావరణ పరిరక్షణ దినను పురస్కరించు కొని, చిన్న వడ్డేపల్లి చెరువు, ఉర్సు రంగ సముద్రం, మట్టవాడ కోట చెరువు, భద్రకాళి చెరువు, కాజీపే టలోని బంధం చెరువు భీ మారంలోని శ్యామల చెరువు, హసన్పర్తి లోని పెద్ద చెరువు మడికొండ లోని పెద్ద చెరువు, మామునూరు లోని చెరువు రంగసాయి పేటలోని బెస్తం చెరువు గుర్రం డెక్క నాచుతో చెరువులు కలుషితం అయి కంపు వాసన కొడుతుందనీ కమిషనర్ కు తెలిపారు. పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన అధికారులు పట్టించుకోవ డంలేదని అన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎర్రబెల్లి









నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే మనందరం బాగుంటామని రైతును, వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చిన తరువాత రైతుల స్థితిగతులు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ది రైతు ప్రభుత్వమని రైతుల కోసం ఆయన అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టాడని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇలా అనేక రకాలుగా రైతులకు అండగా ఉంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. వ్యవసాయ రంగా అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న చర్యల వల్ల రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంట దిగుబడి పెరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క పంట పండడమే కష్టంగా ఉండేదని కానీ ఇప్పుడు రెండు మూడు పంటలు పండుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కేవలం ఐదు గంటలు మాత్రమే రైతులకు విద్యుత్ తీస్తుండగా తెలంగాణలో మాత్రం 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. రైతులకు, వ్యాపారులకు ప్రభుత్వపరంగా అన్ని విధాల అండగా ఉంటామన్నారు. అనంతరం పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ లలిత యాదవ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి జేడీఎం మల్లేశం, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, బిఆర్ఎస్ నాయకులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ రగడ ...

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో శనివారం జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించడం లేదని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రైతు దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భర్త దిడ్డి కుమారస్వామి ఫోటో ఎందుకు పెట్టారని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఫోటో ఎందుకు పెట్టలేదు నిరసన వ్యక్తం చేశారు. చివరికి నాయకులు సద్ది చెప్పడంతో గొడవ ముగిసింది.

రైతును రాజు చేయడమే కేసిఆర్ లక్ష్యం : మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

రైతును రాజు చేయాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్నారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం ఖిలా వరంగల్ లో జరిగిన రైతు దినోత్సవ వేడుకలకు మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కిలా వరంగల్ హనుమాన్ దేవాలయం నుండి రైతు వేదికవద్దకు ఎడ్ల బండ్లతో ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పుడు 4 లక్షల టన్నుల సరుకు గోధంలో నిల్వ ఉంచితే నేడు 30 లక్షల సామర్థ్యానికి పెరిగిందన్నారు. కాళేశ్వరంలో 110 మీటర్ల లోతులో ఉన్న నీటిని పైకి తెచ్చి కొండపోచమ్మకు నీళ్ల తెచ్చిన అపార భగీరథుడు కెసిఆర్ అని అన్నారు. పంట మొదటి దేశం నుండి అమ్ముకునే వరకు రైతులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఐకెపి సెంటర్ల ద్వారా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ అందిస్తూ గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు : పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ధర్మసాగర్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతు బంధువు,రైతు పక్షపాతి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ అని రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర దశబ్ది ఉత్సవాల సందర్భంగా రాయగూడెం గ్రామంలో ఎద్దుల బండ్ల ర్యాలీను ప్రారంభించి రైతు దినోత్సవంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, కలెక్టర్, పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడు కెసిఆర్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను రాష్ట వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.9 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చాటి చెప్పేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో విత్తనాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నాయని అన్నారు. రైతు భీమా పథకం ద్వారా పేద రైతులు చనిపోతే రూ. 5 లక్షలు వస్తున్నాయని అన్నారు. గత 70 సంవత్సరాల కాలంలో ఎవరు చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 9 సంవత్సరాల కాలంలో చేశారని అన్నారు. అనంతరం

ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాకముందు ఘణపురం లో ఎలాంటి అభివద్ధి జరగలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అన్ని రంగాల్లో అభివద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవిని తణప్రాయంగా వదివేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని 55 రైతు వేదికల్లో రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక రైతు వేదికల్లో పంటలపై వచ్చే అనుమానాలు నివత్తి చేసే విధంగా ఏఈఓ లను, శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. జూన్ 2 నుండి 22 వరకు రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో వివిధ రకాల కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వరంగల్ సీపీ రంగనాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అద్భుతమైన అభివద్ధి సాధించిందని అన్నారు. గతంలో రైతులకు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆ సమయంలో పోలీసులను కాపాలాపెట్టి ఎరువులు పంపిణీ చేసేవారని అన్నారు. గతంలో 62 లక్షల ఎకరాల్లో వ్యవసాయం చేస్తే ఇప్పుడు 1.32లక్షల ఎకరాలు సాగవుతుందని అన్నారు. ధాన్యం ఉత్పాదకతలో దేశంలోనే తెలంగాణ 2వ స్థానంలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ లు చాడ సరిత, పిట్టల శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, డీఏఓ దామోదర్ రెడ్డి, మండల రైతు బంధు కోఆర్డినేటర్ సోంపెల్లి కరుణాకర్, కేయూ వీ.సీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, తహశీల్దార్ రజిని, ఏఓ పద్మ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులదే : తూర్పు ఎమ్మెల్యే నరేందర్


రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదేనని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల రైతులతో పోలిస్తే తెలంగాణ రైతుకు ఎంతో గౌరవం ఉందన్నారు. రైతులను విత్తనాలు పురుగు మందులు ఇతర విషయాల్లో ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల రైతుల భూములకు విలువ పెరుగుతుందన్నారు. కిల వరంగల్ అగర్తల రోడ్డును అన్ని విధాల అభివద్ధి చేస్తామని, కీల వరంగల్ ను పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేస్తామన్నారు. రైతు పండించిన పంటను కేంద్రం కొనుగోలు చేయకపోయినా ప్రభుత్వానికి నష్టమని తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఎకరాకు నీళ్ల ఇవ్వాలని లక్ష్యంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వాళ్లలో వాళ్లే తన్నుకుంటున్నారని రైతులకు ఏం చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఆర్డిఓ మహేందర్, ఏసిపి బోనాల కిషన్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, సొసైటీ చైర్మన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ..

కాజీపేట : దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా రైతు దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామం నందు గల రైతు వేదిక నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సాగు దండగ అయితే నేడు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ పండగ అయ్యింది, తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్లలో కోటి ఎగరాలకు సాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచింది. రైతన్నకు పెట్టుబడికి 10,000 సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. రైతుబంధు, రైతు బీమా అందిస్తు, మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవనం అందించి, వ్యవసాయ అధికారుల నియామకం, నకిలీ విత్తనాల అరికట్టడం, రైతు వేదికల నిర్మాణం, ప్రాథమిక సహకార సంఘాల బలోపేతం చేయడం జరిగింది అన్నారు. నాడు రైతులకు కరెంటు కోతలు ఉండేవని నేడు 24 గంటల ఉచిత కరెంటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవద్దని అనేక పథకాలు అమలు చేస్తున్నారు, పథకాలాములతో నేడు పాడిపంటలతో రైతులు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారు అన్నం పెట్టే రైతన్న ఆనందంగా ఉండటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను బీడు భూములను సస్యశ్యామలం చేసిన మహనీయుడు సీఎం కేసీఆర్ అన్నారు. రైతులతో గడపడం ఎంతో సంతోషంగా ఉందని,రైతుల%శీ%దరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, డీసీపీ భారీ ,అర్డిఓ వాసు చంద్ర, ఎమ్ఆర్ఓ కిరణ్ కుమార్ ,పిఎసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, కార్పొరేటర్లు మమిండ్ల రాజు, సంకు నర్సింగ్, ఇండ్ల నాగేశ్వర్ రావు, మండల రైతు బంధు కోఆర్డినేటర్ కంకణాలు సంపత్ రెడ్డి,నాయకు నార్లగిరి రమేష్, సుంచు కష్ణ, సీఐలు రాజు , వేణు , ఏఓ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన సాగు విస్తీర్ణం

1,27,286 ఎకరాల పెంపు, రైతుబంధు కింద రూ.1,325.91 కోట్ల సాయం





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక వరంగల్ జిల్లాలో వ్యవసాయాభివృద్ధి గణనీయంగా జరిగింది. జిల్లాలో వానాకాలం సాగులో భాగంగా 1 లక్షా 27 వేల 286 ఎకరాల మేరకు సాగు పెరిగింది. 2014లో 1 లక్షా 72 వేల 800 ఎకరాలు సాగు కాగా, రాష్ట్రం ఏర్పడ్డాక ప్రస్తుతం సాగు 3 లక్షల 86 ఎకరాలకు పెరిగింది. రైతుబంధు పథకం జిల్లాలో 1లక్షా44వేల763 మంది రైతులకుగాను రూ.1,325.91 కోట్లనుపెట్టుబడిగా ప్రభుత్వం అందించింది. జిల్లాలో 59 రైతు వేదికలను రూ.12.98 కోట్లతో నిర్మించారు. రుణమాఫీ కింద 1లక్షా11వేల 441 మందికి రూ.419.66 కోట్ల సాయం అందించారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి 9 ఏండ్లు పూర్తయి పదో ఏటా ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రం ఏర్పడకముందు, రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన వ్యవసాయాభివృద్ధిని పరిశీలిస్తే గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుంది.

వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు, ఆవిర్భవించాక వ్యవసాయ అభివృద్ధిని పరిశీలిస్తే వానాకాలంలోనే 1 లక్షా 27 వేల 286 ఎకరాల సాగు అదనంగా పెరిగింది. నాడు వ్యవసాయానికి 7-9 గంటలపాటు విద్యుత్తునందిస్తే, నేడు24గంటలపాటు విద్యుత్తునందిస్తున్నారు. 12 మండలాల్లో వానాకాలంలో తెలంగాణ రాకముందు 1లక్షా72 వేల 850 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయగా నేడు 3లక్షల86 ఎకరాలలో పంటలను రైతులు సాగు చేస్తున్నారు. నీటిపారుదల కింద గతంలో 78 వేల 500 ఎకరాల్లో సాగు చేయగా, ఇప్పుడు 2 లక్షల 11 వేల 650 ఎకరాల్లో సాగు జరుగుతుంది.

వరి సాగు విస్తీర్ణంలో పెరుగుదల

తెలంగాణ రాక ముందుతో పోల్చితే ఇప్పుడు వరి సాగు గణనీయంగా పెరిగింది. జిల్లాలో గతంలో వరి సాగు 45 వేల ఎకరాల్లో జరిగితే ఇప్పుడు 1 లక్షా 36వేల ఎకరాల్లో వరిని రైతులు సాగు చేస్తున్నారు. నాడు ధాన్యం దిగుబడి జిల్లాలో 83 వేల 294 మెట్రిక్ టన్నులు వస్తే, ఇప్పుడు 3 లక్షల 34 వేల 400 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుంది.

వ్యవసాయ శాఖలో పోస్టుల భర్తీ

తెలంగాణ రాకముందు వ్యవసాయ శాఖలో ఖాళీలను భర్తీ చేసిన దాఖలాలు లేవు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలో 60 మంది వ్యవసాయ విస్తీర్ణాధికారుల (ఎఇఓ)ను నియమించారు. 12 మండలాల్లో 59 క్లస్టర్లను విభజించి ఎఇఓలను నియమించడంతో రైతులకు సాగులో మెళకువలను వివరించడం జరుగుతుంది. జిల్లాలో 59 క్లస్టర్లలో 59 రైతు వేదికలను రూ.12.98 కోట్లతో నిర్మించి వేధికలలో రైతులకు పంటలసాగు యాజమాన్య పద్ధతులను వివరించడం జరుగుతుంది.

రైతుబంధు కింద రూ.1,325.91 కోట్లు

తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రైతుబంధు పథకాన్ని అమలులోకి తీసుకువచ్చి ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని పెట్టుబడిగాను అందించడం ప్రారంభించింది. జిల్లాలో 1 లక్షా 44 వేల 763 మంది రైతులకుగాను 2 లక్షల 80 వేల 602 ఎకరాలలో ఎకరాకు రూ.10 వేల చొప్పున ఇప్పటి వరకు రూ.1,325.91 కోట్ల ఆర్థిక సాయాన్ని అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబీమా పథకం ద్వారా జిల్లాలో 1,974 మంది రైతులు వివిధ కారణాలతో మృతిచెందగా, వారి కుటుంబాలకు రూ.98.7 కోట్లను పంపిణీ చేశారు. రైతుబీమా పథకానికిగాను ఒక్కో రైతుకు రాష్ట్ర ప్రభుత్వమే రూ.3,555లను ప్రీమియంగా చెల్లిస్తుంది.

రూ.419.66 కోట్ల రుణమాఫీ

రాష్ట్ర ప్రభుత్వం 2014-18 మధ్య రైతులకు ప్రకటించిన రుణమాఫీతో జిల్లాలో 1 లక్షా 11 వేల 441 మంది రైతులకు రూ.419.66 కోట్లను మాఫీ చేయడం రైతులకు ఊరటినిచ్చిం ది. పచ్చిరొట్ట విత్తనాలను సబ్సి డీపై పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 2014కు ముందు రూ.6 కోట్ల సబ్సిడీనిస్తే, ఇప్పుడు రూ.15.57 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వడం గమనార్హం. సబ్సిడీపై ట్రాక్టర్లు, యాంత్రీకరణకు సంబంధించి నాడు రూ.5 కోట్ల సబ్సిడీనిస్తే ఇప్పుడు రూ.31 కోట్ల సబ్సిడీని ఇస్తున్నారు.

2,600 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు

వరంగల్ జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్‌పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తుంది. జిల్లాలో 2,600 ఎకరాల్లో సాగు ప్రారంభించారు. గత ఏడాది నుండి ఆయిల్ పామ్ సాగును ప్రారంభించారు. క్రమక్రమంగా ఆయిల్ పామ్ సాగును పెంచడానికి ఉద్యానశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

భద్రకాళి బండ్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

భద్రకాళి బండ్ అభివృద్ధి పనుల్లో వేగంపెంచి సకాలంలో పూర్తి చేయాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. శనివారం మేయర్, కమీషనర్ షేక్‌రిజ్వాన్ బాషాతో కలసి స్మార్ట్ సిటీ, బల్దియా ఇంజనీరింగ్, అధికా రులతో క్షేత్రస్థాయిలో భద్రకాళి బండ్ పై ఫేస్-2 లో 2 కిలో మీటర్ల మేర కొనసా గుతున్న అభివృద్ధి, సుందరికరణ పనుల పురోగతిని పరిశీ లించారు.బండ్ పై జరుగుతున్న ల్యాండ్‌స్కేపింగ్,గ్రానైట్ ఫ్లోరింగ్, ప్రధాన ముఖ ద్వారం, శిల్ప సుంద రీకరణ, మార్గం, ఎలక్ట్రికల్, టాయిలెట్, గ్రానైట్ పనులను,బండ్ పై జాతీ య జెండా వద్ద నిర్మిస్తున్న క్యాంటీన్ భవనం, పరిపాలన భవనం, బాంకెట్ హాల్ ప్లాన్ ను మేయర్, కమిషనర్‌లు పరిశీలించి వేగవంతంగా పనులు చేపట్టి పూర్తి చేయాల న్నారు. కుడా ఆధ్వర్యంలో హంటర్ రోడ్ సీఎస్ ఆర్ గార్డెన్ ఎదురుగా ఏర్పా టు చేస్తున్న గ్రాండ్ ఎంట్రన్స్, పనుల పురోగతిని పరిశీలించి, పనులన్నీ నాణ్యత తో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికా రులు, గుత్తేదారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు శ్రీనివాస్ రావు, సంజయ్, స్మార్ట్ సిటీ పిఎంఈ ఆనంద్ వోలెటి, ఏఈ కార్తీక్, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులపై జెడ్పీచైర్‌పర్సన్ ఆగ్రహం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని క్లస్టర్ గ్రామాల్లోని రైతు వేదికలో శనివారం రైతు దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఉత్సవాలు నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం 1:20 గంటల వరకు శాయంపేట రైతువేదికలో ఉత్సవాలు నిర్వహించక పోవడంతో వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండ లంలోని గట్లకానీపర్తి, పెద్దకోడపాక, శాయంపేట, ప్రగతిసింగారం గ్రామాల్లోని క్లస్టర్ రైతువేదికలలో రైతు దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేయుటకు వ్యవసా య అధికారులు సర్వంసిద్ధం చేశారు. ముందుగా వరంగ ల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి గట్లకానీపర్తి, పెద్దకొడపాక గ్రామాలలో కార్యక్రమాలు ముగించుకొని మధ్యాహ్నం ఒంటిగంట 20 నిమిషాలకు శాయంపేట రైతు వేదిక వద్దకు చేరుకుం ది. జెడ్పీ చైర్‌పర్సన్ రాక కోసం అధికారులునిరీక్షిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10గంటల నుండి సమావేశం నిర్వహించాల్సి ఉందని, తన కోసం ఎందుకు ఎదురు చూస్తున్నారని, తాను మధ్యలో వచ్చి సమావేశంలో జాయిన్ అయి తానని మండల స్పెషల్ ఆఫీసర్, పరిశ్రమల శాఖ జీఎం హరిప్రసాద్ పై ఆగ్రహంవ్యక్తంచేశారు. అధికారులు మీరు వచ్చాకే సమావేశం ప్రారంభిస్తామని తెలియజేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ రావడంతో సమావేశంప్రారంభమైంది. సమావేశం మధ్యాహ్నం మూడు3 గంటలకు ముగియడంతో ప్రగతి సింగారం వెళ్లకుండానే జడ్పీచైర్పర్సన్ వెళ్ళిపోయారు.

స్మశాన వాటికలో యూజర్ చార్జీలు తగ్గించాలి : సీపీఎం

నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మోడల్ స్మశాన వాటికలో యూజర్ చార్జీలు తగ్గించాలని సిపిఎం నా యకులు భాను నాయక్ డిమాండ్ చేశా రు. శనివారం సిపిఎం నాయకులు భాను నాయక్ మోడల్ స్మశానవాటికను సందర్శించి అక్కడ దహన సంస్కారాలు చేస్తున్న వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని మిగతా స్మశాన వాటికల్లో దహన సం స్కారాలకు రూ.5వేల నుండి రూ.6 వేల యూజర్ చార్జీలు వసూలు చేస్తుండగా ఈ స్మశానవాటికలో మాత్రం రూ.20 వేల వరకు యూజర్ చార్జీలు వ సూలు చేస్తున్నారని ఆర్థికంగా కలిగి ఉన్నవారి నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేసినా సమస్య లేదు కానీ ఆర్థికంగా లేనివారు ,పేదవారి నుండి యూజర్ చార్జీ లు తగ్గించాలని లేనిపక్షంలో కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రమ్మ, భుక్యా రాజమ్మ చిల కమ్మ పద్మ ,రజిత ,మదన్ మంగమ్మ వాలి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ-గణపురం

శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయా నికి అభివద్ధిలో భాగంగా తమవంతుగా కీర్తిశేషులు బొబ్బల సంపత్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులైన రామకష్టారెడ్డి, హరికష్ణ రెడ్డి దంపతులు 25వేల 116 రూపాయలు ఆలయ కమిటీకి అందజేశారు.ఈకార్యక్రమంలోఓ కమిటీ సభ్యులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

ఆదివారం 4 జూన్ 2023 | 2

రేణుక ఎల్లమ్మ గుడికి విరాళాలు అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగే గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్య నారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.25వేల విరా ళాన్ని అందజేశారు అలాగే భూపాలపల్లి జిల్లా బిజెపి పార్టీ నియోజకవర్గ ఇ న్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి కార్యక్రమంలో పాల్గొని 15 వేల రూపాయల విరాళం అందించి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీ స్సులుఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సురక్షా దివాస్ విజయవంతం చేయాలి


నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్షా దివాస్‌ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు జూన్ 4వ తేదీన సురక్షా దివాస్ నిర్వహించడం జరుగు తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కషి, స్నేహపూర్వక విధానాన్ని, సమర్థవంతమైన సేవలను వివరించే విధంగా కార్యక్రమం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో జరిగిన సంస్కరణలను, వాటి విశిష్టతలను సభల ద్వారా, కర పత్రాలు ద్వారా తెలియ పరచునట్లుగా వెల్లడించారు. ఉదయం జిల్లా కేంద్రంలో పెట్రోలింగ్, కార్స్ బ్ల్యూ కోల్ట్స్ ఫైర్, వేహికిల్స్,తో ర్యాలీ ఉంటుందన్నారు. సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బందితో సభలు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి కార్యక్రమాన్ని మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రత్యేక మండలముగా బోర్లగూడెంను ప్రకటించాలి


నవతెలంగాణ -మహాముత్తారం



మారుమూల ప్రాంతం బోర్ల గూడెంను ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అధికారులకు రైతులు వినతిపత్రం అందజేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం నాడు అధికారులకు నూతన మండలముగా బోర్ల గూడెంను ప్రభుత్వం ప్రకటించాలని రైతులు నినాదించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలో గల 12 గ్రామ పంచా యతీ పరిధిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని, మండలంలోని 12 గ్రామ పంచాయతీల ప్రతినిధులు ప్రత్యేక మండల సాధన సమితి ఐక్య కార్యాచరణ కమిటీ శనివారం బోర్లగూడెంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభ సందర్భంగా ప్రత్యేక అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈప్రాంతం పెగడపల్లి, ప్రేమనగర్, బోర్ల గూడెం, కొత్త రేగుల గూడెం, పాతరేగుల గూడెం, స్తంభంపల్లి పీకే, సింగారం, కనుకనూర్, సింగంపల్లి, ఎత్నారం, నర్సింగాపూర్, నర్సింగాపూర్, కిష్టాపూర్, మీనాజీపేట, రెడ్డిపల్లి, మరికొన్ని గ్రామాలను కలిపి ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని ఐక్య కార్యాచరణ కమిటీ కోరింది, ఈ ప్రాంతం అభివద్ధికి ఆమడ దూరంలో ఉందని, అధిక శాతం గిరిజనులు నివసించే అటువంటి ప్రాంతమని, ప్రతి విషయంలో వెనుకబడి ఉందని, ఆర్థిక, రాజకీయ, విద్యా వైద్యరంగంలో చాలా వెనుకబడి ఉందని, ఎంత చిన్న పని ఉన్నప్పటికీ 30, 40 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని,కాబట్టి ప్రత్యేక మండల ఏర్పాటు చేసినట్లయితే అనేక సౌకర్యాలు సమకూర్చింపబడి, ముందుకు వెళ్లే అవకాశం ఉందని, తద్వారా ఈ గ్రామాలన్నీ అభివద్ధి చెందుతాయని ఐక్య కార్యాచరణ కమిటీ అభిప్రాయపడింది, ఇట్టి విషయంలో రాజకీయ పార్టీలకతీతంగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, ప్రతినిధులు తమ తమ రాజకీయ పార్టీల నాయకులకు ఒప్పించి ప్రయత్నం చేయాలని కోరింది, వర్షాకాలం వచ్చిందంటే పై అన్ని గ్రామాలకు మండల కేంద్రానికి వెళ్లడం గాని ఇతర నిత్యవసర సరుకులకు వెళ్లడం గాని తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు కోరడం జరిగింది, బోర్ల గూడెం కేంద్రంగా ప్రత్యేక మండలం ఏర్పాటు తప్పనిసరి అని నాయకులు తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిఘా నేత్రాల నీడలో పల్లెలకు భద్రత

నవతెలంగాణ-మహాముత్తారం



ఒక నిఘా కెమెరా వందమందితో సమానమని స్థానిక ఎస్సై సుధాకర్ అన్నారు. శనివారం మహాముత్తారం మండలంలోని రేగులగూడెం గ్రామంలో సీసీ కెమెరాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామస్తులకు సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మీ యొక్క గ్రామంలోని సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా కెమెరాల్లో నమోదయ్యే చిత్రాల ఆధారంగా వివిధ నేరాల్లో నిందితులను సులువుగా పట్టుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ట్రాక్టర్ యూనియన్, కిరాణా షాప్ యజమానులు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో హమాలి కార్మికుడి మృతి


నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రానికి చెందిన జెట్టి మహేందర్ (35) వడదెబ్బతో శనివారం ఉదయం మతి చెందాడు. ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహేందర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పని చేస్తున్నాడు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని కాంటాపెడుతూ లారీల్లోకి ఎక్కించేవాడు. ఈ క్రమంలో ఎండ తీవ్రతకు గురై రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం ఆయనను ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో చికిత్స పొందుతూ మతి చెందాడు. మతుడికి భార్య బద్రి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడు. మతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన జెట్టి మహేందర్ అనే భవన నిర్మాణ కార్మికుడు. హమాలి కార్మికుడు. శనివారం మృతిచెందగా ఆయన కుటుంబానికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు సోక్కం సదయ్య ముదిరాజ్. పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించాడు. వేసవికాలంలో హమాలీ పని చేస్తూ ధాన్యం బస్తాలు ఎత్తుతుండగా ఎండ దెబ్బ తగిలి అస్వస్థకు గురైనట్లు తెలిపారు. ఎండ దెబ్బతో మతి చెందిన మహేందర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేందర్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని తెలిపారు.

కొనుగోళ్లలో జాప్యం..రోడ్డెక్కిన రైతన్న

నవతెలంగాణ-మల్హర్ రావు



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు కాంటాలు పెట్టకుండా రోజుల తరబడి తిప్పుకోవడంతో మండ లంలోని కొండంపేట రైతులు కొను గోలు కేంద్రాల్లో శనివారం ఆందోళన చేపట్టి కొయ్యూర్ ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు. వళ్లెంకుంట ఎంపిటిసి సభ్యురాలు,కొండంపేట మాజీ సర్పంచ్ పోటు ప్రభాకర్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాజిరెడ్డి లు రైతులకు మద్దతు ప్రకటించి ఆందోళన ఉధృతం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దీంతో రోడ్డుపై ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి.సంఘటన స్థలానికి కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.అయిన రైతులు వినకపోవడంతో అటుగా వెళుతున్న భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. వర్షాకాలం దగ్గ రకు వస్తున్న ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లతో మాట్లాడి కొనుగోళ్లలో వేగం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఇందుకు తోడుగా సివిల్ సప్లై అధికారులు సైతం ధాన్యం త్వరిగతిగా కొను గోలు చేసేలా చర్యలు చేర్పడతామనడంతో రైతులు ఆందోళన విరమించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కాళేశ్వరానికి జాతీయ హోదా ఎందుకు కల్పించడం లేదు... బీఆర్ఎస్‌తో దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ- రేగొండ

రైతుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇటీవల నూతనంగా నిర్మించిన మండలంలోని రేపాక, దుంపిల్లపల్లి, సుల్తాన్పూర్, చిన్నకోడపాక రైతువేదికలను ప్రారంభించారు. అనంతరం చిన్నకోడపాక గ్రామంలో రైతుల అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతు బీమా ఉచిత కరెంటు రైతు బంధు వంటి అనేక రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నా మని అన్నారు. రైతులు పండించిన పంటను కొనేందుకు కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఎక్కువ దిగుబడి వచ్చినందున పంట కొనుగోలులో కొంత ఆలస్యమైనప్పటికీ వారం రోజుల్లో రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో పామ్ ఆయిల్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దష్ట్యా పామాయిల్ పంటలు పండిస్తే అధిక దిగుబడి వచ్చి రైతులు అభివద్ధి చెందుతారని లక్ష్యంతో ఫామ్ఆయిల్ సాగు ప్రభుత్వమే సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. పామాయిల్ పంట సాగును పెంచాలని అధికారులకు రైతుబంధు కోఆర్డినేటర్లకు సూచించారు. దేశంలో వ్యవసాయ రంగం అభివద్ధి చెందాలంటే బిఆర్ఎస్ తోటే సాధ్యమ వుతుందని తెలిపారు. కాలేశ్వరానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు జాతీయ హెూదా కల్పించడం లేదని ప్రశ్నించారు. ఆంధ్రలో నిర్మిస్తున్న పోలవరానికి జాతీయ హెూదా కల్పించి, కాలేశ్వరానికి ఇవ్వకపోవడం అన్యాయమని ఆరోపించారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని గతంలో చేపట్టామని మిగిలిన వారికి వచ్చే రెండు మూడు నెలల్లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కులవత్తులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే అంతర్గత రోడ్లను నిర్మిం చామని స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, ప్రకతి వనాలు, క్రీడా ప్రాం గణాలు, నూతన గ్రామపంచాయతీలో పంచాయతీ భవనాలు నిర్మించామని తెలిపారు. అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకే కషి చేస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ నడిపెళ్లి విజ్ఞాన్ రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, వైస్ ఎంపీపీ కుందూరు ఉమా విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, తాసిల్దార్ షరీపుద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు రహీం, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మటిక సంతోష్, ఎంపీ టీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్య క్షులు అంకం రాజేందర్, సర్పంచులు పొన్నగంటి తిరుపతి, అంబాల చందు, గుండు బుచ్చమ్మ పాత పెల్లి సంతోష్, చిగురుమామిడి రజిత రాజు, నడిపెల్లి శ్రీని వాసరావు, కుసుంబా రంజిత్, లింగంపల్లి శ్వేత రాజు, అడప స్వర్ణలత సుధాకర్, నాయ కులు మోడెమ్ ఉమేష్ గౌడ్, బొట్ల రవి సామ్రాట్, గంజి రజినీకాంత్, అమ్ముల రాజయ్య పట్టెం శంకర్, కొలెపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడి పద్ధతి అవలంభించాలి

అడిషనల్ కలెక్టర్ దివాకర


నవతెలంగాణ-టేకుమట్ల



రైతులందరూ ఎప్పుడు ఒకే విధమైన పంట పండించకుండా తప్పనిసరిగా పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని టేకుమట్ల, వేలంపల్లి, పంగిడిపల్లి, బోర్నపల్లి గ్రామాలలోని రైతు వేదికలలో ఆయా గ్రామాల్లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లతో, ట్రాక్టర్లతో, కోలాట బందాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా రైతు వేదికల క్లస్టర్ లోని గ్రామాల రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన సమావేశానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్ హాజరై మాట్లాడుతూ రైతులు ఎప్పటికీ ఒకే పంటను వేయడం వల్ల భూసారం తగ్గుతుందని, పంట దిగుబడి సక్రమంగా రాదన్నారు. మనకు వాటర్ శాతం పెరిగినందువల్ల వరి పంటకు తోడుగా ఆయిల్ ఫామ్, ఫిషరిస్టు, ఇలాంటివి ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందుతారన్నారు. మండల వ్యవసాయ అధికారుల సూచనలు,సలహాలు రైతులు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వంటలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, అధిక దిగుబడులు పొందేలా చూడాలన్నారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, రైతును రాజు చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుబంధు, రైతు బీమా, దేశానికే ఆదర్శం అన్నారు. మధ్య దళారుల బెడద లేకుండా రైతు బంధు నేరుగా రైతు ఖాతాల్లో జమ చేసి పంట పెట్టుబడి సాయంగా అందించడం జరుగుతున్నది అన్నారు. రైతు చనిపోతే రైతు కుటుంబం ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతు వేదికల ద్వారా రైతులందరూ ఒకే చోట కలుసుకొని వారి వారి పంటల సాగుపై చర్చించుకోవాలనే ఉద్దేశం తోనే రైతు వేదిక భవనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కొరకు నిత్యం పాటుపడుతున్న ప్రభుత్వాన్ని మనమందరం కాపాడుకోవాలని, రానున్న రోజుల్లో రైతాంగ అభివద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు 60 సంవత్సరాల లో చేయని పనులను బి ఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల లో చేసి చూపించిందన్నారు. రైతు ఆత్మహత్యలు, కరెంటు కోతలు, సాగునీరు, తాగునీరు సమస్యలు తెలంగాణ రాష్ట్రంలో లేవన్నారు. రైతాంగ అభివద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం పని చేయడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐలయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి , అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు, పిఎసిఎస్సి డైరెక్టర్లు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి

నవతెలంగాణ-చిట్యాల



పేద ప్రజల అవసరాలకు అనునిత్యం పాటుపడే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చల్లగరిగ, ముచినీపర్తి గ్రామలలోని లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను స్వయంగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు అనేక సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నేతత్వంలోనే అని అన్నారు. గ్రామానికి చెందిన లింగమ్మ , కిషోర్ రెడ్డి లకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.39000ల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటీసీ గొర్రె సాగర్ పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి సంస్థ ఆర్థిక సహాయంతో పేదలకు ఆహార ధాన్యాల పంపిణీ



నవతెలంగాణ- చిట్యాల

గత పది రోజుల క్రితం మండలంలోని శాంతినగర్ గ్రామనికి చెందిన తిరుపతి దశరథం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి పూర్తిగా ఇండ్లు కాలిపోయి నిరాశ్రులయ్యారు ఈమేరకు ఆర్‌డిటి సంస్థ వారు గ్రామాన్ని సందర్శించి వారి స్థితి గతులు తెలుసుకొని వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబాలకు గ్రామ సర్పంచ్ చింతల శ్వేతా సుమన్ సమాచారం మేరకు ఆర్డిటి సంస్థ ఆర్థిక సహాయం అందించారు ఒక కుటుంబానికి 75 కేజీలు బియ్యం, 10 కేజీల కందిపప్పు, 10 కేజీల రాగులు, 10 కేజీల గోధుమలు, 12 లీటర్ల ఆయిలు తగు ఇంటి సరుకులను పంపిణీ చేయడం చేశారు. ఈ సహా యాన్ని పొందిన రెండు కుటుంబ సభ్యులు ఆర్డిటి సంస్థకు కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఏరియా టీమ్ లీడర్ లక్ష్మయ్య, , సంస్థ సిబ్బంది పద్మ గ్రామ ప్రజలైన రాంబాబు, శ్రీను, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాటారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని దామరకుంట, కాటారం, రేగుల గూడెం, చింతకాని, చిదినెపల్లి రైతు వేదికల వద్ద రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతు వేదికల వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్, జిల్లా క్రీడా అధికారి సునీత, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్లా నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారని అన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రవేశపెట్టారని తెలిపారు.దామరకుంట రైతు వేదిక వద్ద జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ను రైతులు అడ్డుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఆలస్యం అవుతుందని. లారీలుసరైన సమయంలో రాకపోవడంతో నిల్వలు పెరిగిపోతున్నాయని, ఒక క్వింటలకు 10 కిలోల చొప్పున మిల్లు యజమానులు కోత కోస్తున్నారని అన్నదాతలు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాల అధికారి సునీత, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఏవో రామకష్ణ, సర్పంచులు ఆత్మకూరు రాజయ్య యాదవ్, వెన్నెల, ఎంపీటీసీ బాసాని రవి, ఏ ఈ ఓ దీపక్, రైతుబంధు కోఆర్డినేటర్ బి లక్ష్మీ మనోహర్, పంచాయతీ కార్యదర్శులు గంగాధరన్, అపర్ణ, సాయి కష్ణ, ప్రసన్న, కుమార స్వామి, ఉపాధి హామీ టీ ఏలు శ్రీనివాస్ ,మనోజ్ ఐకెపి సీసీలు, వివో లు రైతులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ బైక్ ఢీకొని బాలుడు మృతి

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వీరబోయిన రామ్ చరణ్ (14) అనే బాలుడికి ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడ మతి చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వీరబోయిన సంతోష్ కు ఇద్దరు కుమారుడు చిన్న కుమారుడు రామ్ చరణ్ ఇంటి నుండి బయటకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో రామ్ చరణ్ ట్రాక్టర్ కింద పడ్డాడు. రామ్ చరణ్ కు తలకు తీవ్రమైన గాయం కాగా తల నుండి తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో రాంచరణ్ మతి చెందాడు. రామ్ చరణ్ ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు.

సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాల పంపిణీ

నవతెలంగాణ-గణపురం

భద్రాచల సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను శనివారం ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ప్రతి సంవత్సరం గోటితో ఓలిచిన తలంబ్రాలు భద్రాచలం ఆలయానికి పంపిస్తారు దీంతో ధర్మారావుపేట సేవ సమితి కి తలంబ్రాల అక్షతలు పంపించారు వారు పంపించిన తలంబ్రాలను భక్తులకు ఇంటింటా తిరిగి పంపిణీ చేశారు. ఈ గోటి తాళంబ్రాల కార్యక్రమానికి వడ్లు సహకరించిన రైస్ మిల్లర్ జిల్లా అధ్యక్షులు కోరే రవికి ప్రత్యేక కతజ్ఞతలు తెలపారు. తలంబ్రాల పంపిణి కార్యక్రమంలో సేవ కమిటీ నిర్వాహకులు ఆకుల సుభాష్, బెనికి రాజు,దూలం శంకర్, ఆకుల దామోదర్, గాజ రమేష్, సింగం రాజవీరు కురిమిళ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో.. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : గండ్ర

నవతెలంగాణ-చిట్యాల



గౌడ కులస్తులు ఎంతో ఆరాధ్య దైవంగా కొలిచే రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి నియోజ కవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో స్థానిక గౌడ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్ర మానికి ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ వంతు సహాయంగా రూ.75 వేలు గుడి అభివద్ధి కోసం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని శాలు వాతో సన్మానించి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి గౌడ సంఘం నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు అందుకున్న రాజబాబు



నవతెలంగాణ -మహాముత్తారం

తెలంగాణ మాల మహానాడు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పక్క ల రాజబాబు చేసిన సేవలను గు ర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ యంతి సందర్భంగా దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగిం ది. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డును ప్రధానం చేయడం జరిగింది అవార్డు గ్రహీత పక్కల రాజబాబు మాట్లాడుతూ ఈఅవార్డు రావడానికి సహకరించిన తెలంగాణ మా ల మహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి కి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ధన్యవాదాలు తెలిపారు.శ్రమకు గుర్తింపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దళిత రత్న బిరుదు అన్నారు. తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి మాట్లాడుతూ.132వ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్క రించుకొని దళిత జాతిపై జరు గుతున్న సమస్యపై నిత్యం పోరాడుతూ జాతి సమస్యల పరిష్కారానికై హక్కుల సాధనకై అహర్నిశలు పోరాటం చేస్తున్న దళిత నాయకులు పక్కల రాజబాబు ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి దళితరత్న అవార్డును 2023 వ సంవ త్సరానికి గాను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువా కప్పి షీల్డ్ అందజేసి దళితరత్న అవార్డును అందజేశారు.

ఘనంగా గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-చిట్యాల

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు వరంగల్ జిల్లా రూరల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేం ద్రంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. ఎంపీటీసీ పద్మశాలి మం డల అధ్యక్షులు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కట్కూరి పద్మ నరేం దర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో టౌన్ యూత్ అధ్యక్షులు మాస్ రమేష్ ఏలేటి రామయ్య, పల్లె యూత్ అధ్య క్షులు మర్రి నరేష్, చిట్యాల మండల సోషల్ మీడియా ఇన్చార్జి కట్కూరి రాజేం దర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ తిరుపతి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో..

జడ్పీ చైర్పర్సన్, జయశంకర్ భూపా లపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు మండలంలో ఘనంగా జరు పుకున్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ మహిళా నాయ కురాలు బైరి శైలజ రెడ్డి చిన్నకోడపాకలో జరిగిన రైతు వేదికలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో జ్యోతి జన్మదిన వేడుకలను నిర్వ హించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రమంలో నాయకులు శుక్రవారం రాత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గురించి కాంగ్రెస్ పార్టీ నాయ కుల గురించి కాం గ్రెస్ పార్టీ అభివద్ధి గురించి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందానే సర్పంచి కోట లక్ష్మిసమ్మయ్య శనివారంనవతెలంగాణ తో మాట్లాడుతూమా నాయకుని గురించి గానీ కాంగ్రెస్ పార్టీ గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు లేదు మీరు మాట్లాడే ముందు మీ నైతికత గురించి ఆలోచించుకోవల ని హెచ్చరిస్తున్నాను మీ గురించి గానీ మీ పార్టీ విధానం గురించి గానీ ప్రజలందరికీ తెలుస కాలేశ్వరం ప్రాజెక్టు కమిషనర్ల ప్రాజెక్టు కాదా ఒకసారి ఆలోచించుకోవాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం అన్నది వాస్తవం కాదా తెలం గాణ రాష్ట్ర ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను అన్నది వాస్తవం కాదా దళిత ముఖ్యమంత్రి ఏమైంది ఒకసారి దళితులు ఆలోచించుకోవాలి దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అన్నది వాస్తవం కదా దళితులకు మూడెకరాల భూమి ఏమైంది దళిత నాయకులు మీరు ఆలోచించుకోవాలి నిరుద్యోగ భతి ఇస్తామన్నారు నిరుద్యోగ భతి నీలపాలైన వాస్తవం కాదా ఇందులో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని దుర్మార్గ మైనటువంటి ప్రభుత్వం కాదా? కాలేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల గత మూడు పర్యాలు గోదావరి ఉప్పొంగి పంటలు మునిగి రైతులు తీవ్ర నష్టం వాటిలితే రైతులను ఆదుకోలేని ప్రభుత్వం కదా? కాలేశ్వరం ప్రాజెక్టు వలన ఈ ప్రాంతానికి ఏమైనా లాభం ఉందా ఒకసారి మీరు ఆలోచించుకోండి.

ఈ నియోజకవర్గ ప్రజలకు రైతులకు ప్రాజె క్టు వల్ల ఎటువంటి లాభం లేదు అన్నది వాస్తవం కాదా? ఇదే నాబంగారు తెలంగాణ దళిత నాయకులు ఆలోచించాలని డిమాండ్ చేస్తున్నాను. 9 ఏళ్ల కాలంలో ఏమి చేయలేని ఈ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ ప్రభు త్వాన్ని అతి దగ్గరలోనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ గురించి గానీ కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి గానీ పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని సర్పంచి లక్ష్మి సమ్మయ్య హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు చేయాలని వినతిపత్రం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని కొండంపేట ఎంపీటీసీ సభ్యురాలు నాగరాణి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు.శనివారం వెంకటేశ్వర రైస్ మిల్ యజమాని,సివిల్ సప్లై అధికారులకు రైతులు శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని మొదటి ప్రాధాన్యతతో విక్రయించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పోటు ప్రభాకర్ రెడ్డి,ఇరుకు పోచయ్య, రైతులు కొడారిబాపు, పోటు పొచ్చిరెడ్డి, ఏనుగు తిరుపతి,తోడే లక్ష్మన్,వినోద్, చిర్ల వినోద్, రామన్నచల్ల బాపు,తోటపల్లి రాజయ్య పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే సర్కారు ధ్యేయం



చిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణలో రైతుల క్షేమం కోరే ప్రభుత్వం ఉందనిచిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని రైతువేదిక లో చిల్పూర్, పల్లగుట్ట, క్రిష్టాజిగూడెం గ్రామాల రైతులతో సంబరాలు జరుపుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపిపి హజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వం లో దేశంలో ఎక్కడాలేని విధంగా, తెలంగాణ ఒక్కటే రైతు రాజ్యంగా అవతరించిందన్నారు. వరి ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ రైతులపై ఉన్న ప్రేమతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. రైతులకు ఏ బాధలు రాకుండా చూసుకుంటున్న ప్రభుత్వం ఇక్కడ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విమల, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై వినయ్ కుమార్, ఎంపివో మధుసుధన్,సర్పంచ్ రాజ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ రామాచారి,ఎంపిటిసి సాధం నర్సింహులు, ఉప సర్పంచ్ పిట్టల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్

ఆదివారం 4 జూన్ 2023

మాజీ స్పీకర్ మీరాను కలిసిన ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమారిని శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. ఈమేరకు ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మీరా కుమారి చేసిన ఘనతను వివరించారు. అంతేగాకుండా రాష్ట్ర నాయకులను కూడా కలిసి నియోజక వర్గ స్థితిగతులు, పార్టీ ఉన్నతిని గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో మాజీ కార్పొరేటర్ బేడ బుడగ జంగాల వైస్ చైర్మన్ చింతల గిరి ఆదేశాల మేరకు బచ్చన్నపేట బేడ బుడగ జంగాల మండల అధ్యక్షుడు సిరిపాటి రామదాసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బాంధవుడు మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎల్లవేళల మంత్రి హరీష్ రావు వెంటే మా బేడ బుడగ జంగాలు ఉంటారని అన్నారు. రానున్న రోజుల్లో మా బేడ బుడగ జంగాల తరపున చింతల గిరికి ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల జిల్లా కార్యదర్శి చింతల వెంకటయ్య చింతల లక్ష్మి పర్వతం ఎల్లమ్మ గంగరబోయిన రాజవ్వ ,సాయిలు, తూర్పాటి బాల సిద్దులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో విద్యార్థుల విలవిల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బిఆర్ఎస్ అధికారం చేపట్టినప్పటి నుండి తెలంగాణలో 9 సంవత్సరాలుగా విద్యార్థులు వసతులు లేక విలవిల్లాడుతున్నారని ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ ఆరోపించారు. శనివారం స్థానిక 29 వార్డులో ఎన్ఎస్యూఐ రాష్ట్ర నాయకులు తారీఖ్ ఇలాహి ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎస్యూఐ జిల్లా సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎటువంటి న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. అదేవిధంగా జనగామ జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల, పిజి కళాశాలతో పాటు అన్ని వసతులతో కూడిన కళాశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనగామ జిల్లా ఏర్పడిన తర్వాత మంత్రి ఉన్నప్పటికీని ఎటువంటి మార్పు సాధించలేకపోయామన్నారు. జిల్లాలో ఏకైక మైనార్టీ హాస్టల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు పేద మధ్యతరగతి విద్యార్థులకు సాయం చేయాల్సింది పోయి ప్రభుత్వంలో ఉన్నామని, పదవిని అడ్డుపెట్టుకొని కొంతమంది నాయకులు పాఠశాల విధివిధానాలను నాశనం చేస్తున్నారన్నారు. ఆ పాఠశాలలో బిఆర్ఎస్ నాయకుల రాజకీయాలను అదుపు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారుల మీద ఉందన్నారు. జనగామలో ఉన్న నిరుద్యోగులకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి హామీలు ఇవ్వలేకపోతుందన్నారు. ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు తారిఖ్ లాహి మాట్లాడుతూ వార్డులో, పట్టణంలో మైనార్టీ విద్యార్థులకు, యువతకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతపురి ప్రభువు కిరణ, ముఖ్య నాయకులు మజర్, రాజేష్, అజయ్, అఖిల్, అమీర్, సోను, ఫైసల్, సయ్యద్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భాంధవడు మన ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రెండవ రోజు రైతు దినోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వనపర్తి , బండ్లగుడెం సిరిపురం, కుందారం క్లస్టర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలలో సర్పంచ్‌ల శ్రీధర్, విజయ ,మర్రి లక్ష్మీ, శాడ సుగుణ అధ్యక్షత సమావేశం జరిగింది. ముఖ్య అతిథిలుగా ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ,మొదటగా వనపర్తి గ్రామంలో డీసీపీ సీతారాం , ఎసిపి రఘు చందర్ , ఎసై ప్రవీణ్ పాల్గొన్న గా ఎంపిపి జయశ్రీ , జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి లు మా ట్లాడుతూఒకనాడు ఒక పంట కి నీరు లేకుండే ...కానీ నేడు ప్రతి ఎకరాకు రెండు పంటలకు నిరందంచి , గౌరవ కెసిఆర్ నాయకత్వంలో హరిత విప్లవమే సాధించాం.. నేర్రలు వారిన నేలను కాళేశ్వరం నది తో తడిపిన మహానుభావుడు మన కెసిఆర్ ఒకనాడు వ్యవసాయానికి విడుదల వారీగా 7 గంటల కరెంటు ఉండే ...నేడు కెసిఆర్ నాయకత్వంలో ఉచితంగా 24 గంటల కరెంటు వస్తుంది .ఒకనాడు రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే పండిస్తుండే అరకొర వసతులతో . కానీ నేడు అన్ని వసుతలతో 157 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తా ఉన్నాం . ఆనాడు ధాన్యం సేకరణలో 14, 15 వ స్థానం లో ఉన్న మన రాష్ట్రం నేడు దేశంలో మొదటి స్థానంలో ఉండడమే కాకుండా దేశానికే అన్నం పెట్టే స్థాయి కి వచ్చాం . దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుకు రైతుకు పెట్టుబడి సాయం కింద రెండు పంటలకు ఎకరాకు 10 వేయిలు రూపాయలు రైతుబంధు అనే పథకం ద్వారా సాయం అందజేశారు...నేడు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 65 లక్షల మంది రైతులకు 65 వెయిల కోట్లు రూపాయలు జమ చేసినం .

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం గత కొన్ని రోజుల కింద ఆరోగ్యం బాగాలేక అకాల మరణం చెందిన చింతల సోమలక్ష్మి వారి ఫ్యామిలీని బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో కలవడం జరిగింది.. ఈ సందర్భంలో బిజెపి గ్రామ శాఖ తరపున 100 కిలోల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చౌదరిపల్లి సతీష్ , గ్రామ శాఖ అధ్యక్షులు బండ ఆంజనేయులు సహకారంతో చేయబడింది.. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వడగం రాజేష్, బీజేవైఎం మండల కార్యదర్శి మరి కుక్కల ప్రశాంత్ ,గ్రామ ప్రధాన కార్యదర్శి భానుచందర్ ,బిజెపి సీనియర్ నాయకులు బడికే కర్ణాకర్, బిజెపి సీనియర్ నాయకుడు కెమిడి సాయి ,గ్రామ శాఖ యువమోర్చా ఉపాధ్యక్షులు గంగుల వినయ్, యువ మోర్చా గ్రామ శాఖ కార్యదర్శి అనిల్, బడికె చంద్రి తదితరులు ప్రజలు పాల్గొనడం జరిగింది..

లయన్స్ క్లబ్ బి బాయిజ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-జనగామ

లయన్స్ క్లబ్ జనగామ బీ బాయిజ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు పసునూరి ప్రవీణ్ రెడ్డి కుమార్తె అన్విత రెడ్డి జన్మదినం పురస్కరించుకొని స్థానిక శ్రీ రాజరాజేశ్వర అనాథ వద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తన పుట్టిన రోజు సందర్భంగా వద్ధులకు అన్న ప్రసాద వితరణ చేసిన అన్విత రెడ్డి కుటుంబ సభ్యులను భగవంతుడు గొప్పగా ఆశీర్వదించాలని లబ్దిదారులు వద్ధులు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బుక్క బాల భరద్వాజ్, కోశాధికారి కొడిపాక బాలరాజ్, క్లబ్ విస్తరణ చైర్మన్ కన్నా శ్రీనివాస్ ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ అని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా రాజయ్య అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో రైతు దినోత్సవ సందర్భంగా శనివారం పల్లెనిద్ర ముగించుకుని, రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు దండుగన్న వ్యవసాయం కేసీఆర్ పాలనలో పండుగైందని అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో పురస్కరించుకుని మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, నమిలిగొండ గ్రామంలో రైతువేదికలో రైతు కో ఆర్డినేటర్ పురుమాని ఐలోని ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఆవిర్భవించి 9ఏండ్లు గడిచిన నేపథ్యంలో రాష్ట్రంలో 2604రైతు వేదికల్లో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని అన్నారు. సీఎం రైతుల పక్షాన నిలిచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు.

సాగులో సమస్యలు వస్తే వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 34 రైతు వేదికలుండగా, సమస్యల పరిష్కారానికి రైతులందరూ ఒకే చోట కూర్చుని చర్చించుకునే వీలు కలదని అన్నారు. 2018 వాన కాలం నుండి 2022 యాసంగి, పది విడతలలో తాటికొండ క్లస్టర్ లో 1686మంది రైతులకు రూ. 2 కోట్ల 18 లక్షల 43 వేల 661, కొత్తపల్లి గ్రామంలో 522 మంది రైతులకు రూ. 57 లక్షల 99 వేల 732 వచ్చాయని అన్నారు. డివిజన్ కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, సర్పంచులు సురేష్, ఉప్పుల స్వామి, ఏఎంసి చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, ఎంపిటిసి రజాక్,వెంకట స్వామి, కనకం స్వరూప, ఏఈఓ ఈశ్వరి, ఉప సర్పంచ్ చందు, రైతులు, పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు...

రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం :ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా (21) రోజులు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు రైతు దినోత్సవల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.రూరల్ డెవలప్మెంట్, ఉద్యానవన శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, డీసీపీ సీతారాంలతో కలిసి కొడవటూర్ గ్రామంలో రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవం సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా,ఉచిత కరెంటు, గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగ యంత్రాలపై సబ్సిడీ రుణాలు, పంటలపై వివిధ రకాల రాయితీలు తదితర పథకాలు ప్రవేశపెట్టి, సాగులో ఉన్న ప్రతి గుంట భూమికి సాగు నీరు అందించేందుకు గాను ప్రాజెక్టులు, కెనాల్స్, చెరువులు, కుంటల ద్వారా నిరందించడం జరుగుతుందన్నారు ఇలా రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రూరల్ డెవలప్మెంట్, ఉద్యానవన శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రైతు దినోత్సవంలో భాగంగా రైతుల కోసం రైతు వేదికల ద్వారా వివిధ రకాల సమస్యలు పరిష్కరించుకోవడం కోసం రైతు వేదికలను కేంద్రంగా ఉంచుకొని సలహాలు, సూచనలు తీసుకోవాల్సిందిగా అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ రోజు రైతు దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ప్రతి గ్రామాల్లో ఉన్న రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమాలు



నిర్వహించి ప్రభుత్వం నుండి రైతులకు అందే సౌకర్యాల గురించి వివరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపాలని రైతు బీమా రైతు బంధు రైతుకు సంబంధించిన వివిధ రకాల రాయితీ రుణాల భీమాల గురించి అధికారులు వివరించడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు రైతులు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కమిషనర్ ఎం.హనుమంతరావు, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, రైతు బంధు అధ్యక్షుడు రమణారెడ్డి, ఎడ్ల బండ్ల, ట్రాక్టర్స్ డప్పు వాయిద్యాల కోలాటాలు, ఒగ్గుడోలు ప్రదర్శనలతో ఊరేగింపుగా రైతు వేదికల వద్దకు చేరుకుని కొడవటూరు రైతు వేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, పిఏ ఎస్సీ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కోడవటూరు సర్పంచ్ జి.సతీష్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి, ఉద్యానవన శాఖ అధికారిని కేఆర్ లత, డిఐఓ బి శ్రీనివాస్ తాసిల్దార్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి నాంది : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మన రాష్ట్రంలో రైతు లేకుంటే మానవ మనుగడ శూన్యమని, కష్టకాలంలో రైతును కాపాడుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని కంటాయపాలెం, అమ్మాపురం లోని రైతు వేదిక క్లస్టర్లలో తెలంగాణ అవతరించి నవ వసంతాలు పూర్తిచేసుకుని దశాబ్ది ఉత్సవాలు 2023లో భాగంగా యావత్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రెండవ రోజు రైతు దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటినుండి నేటి వరకు రైతుల అభివృద్ధి వారి శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలతో రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. 75 సంవత్సరాల లో రైతుల కోసం దీర్ఘ ఆలోచన వారి సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం ఆలోచించలేదని,2 సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలను అదనంగా సాగులోకి తెచ్చి 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ రైతు బందు పెట్టుబడి సహాయంతో రైతంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మనదని, రైతు మరణిస్తే రైతు బీమా ద్వారా ఆపదలో ఆదుకుంటు భరోసా కల్పిస్తూ రైతు అభ్యున్నతే లక్ష్యంగా రైతుల కోసం ప్రయోగాత్మక పథకాలు చేపడుతూ మూడు కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి దేశానికే ధాన్య భాండాగారంగా రాష్ట్రం పేరందుతుందని, వరి పంట పండించడంలో తెలంగాణ అగ్రస్థానంలో రాష్ట్రం ఉందని, కొత్త వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు మార్కెట్ యార్డ నిర్మాణం పెద్ద కవర్ షెడ్ల నిర్మాణం స్వాగత తోరణాలు మార్కెట్ యార్డుల్లో ప్లాట్ ఫామ్‌లు రైతు విశ్రాంతి భవనాలు టాయిలెట్స్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వనైనదని 17.35 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను అదనంగా నిర్మించి అందుబాటులోకి తేవడం జరిగిందని, రైతులు తమ సరుకును గోదాములో నిల్వ ఉంచినట్లయితే180 రోజుల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం సిసి కెమెరాలతో పర్యవేక్షణ పశు వైద్య ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.3 కోట్ల ట్ల 50 లక్షల టన్నుల ధాన్యం పెరిగాయని, రైతు వేదికల ద్వారా ప్రయోగాత్మకమైన పంటలు రైతులకు ఉన్న సమస్యలను, విశ్లేషణంగా చర్చించుకునేందుకు రైతు వేదికలు చక్కటి మార్గమని, కాలేశ్వరం రెండు సంవత్సరాల్లో కట్టి విపరీతంగా నీళ్లను వద్దనే విధంగా పంపిస్తూ 24 గంటల ణ్యమైన కోతలు లేని కరెంటు అందిస్తూ, బోరు బావుల్లో నిరంతరం ఊట ఉండే విధంగా చెరువుల పునరుద్ధరణ రైతు సంక్షేమానికి సూచికలని మంత్రి అన్నారు. కేంద్రం ఒక్కో మోటర్కు1.20 వేల రూపాయల బిల్లు మీటర్లు పెట్టాలని



దురాలోచనలో ఉందని, కెసిఆర్ ప్రాణం ఉండగా మీటర్లు పెట్టనీయువనని తేల్చి చెప్పిన ఉద్యమకారుడు మన ముఖ్యమంత్రి అని మన ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని కాపాడుకోవాలని, కేంద్రం 3 నెలలుగా వడ్లు కొనడం లేదని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని రైతులు అధైర్య పడవద్దని దశాబ్ది ఉత్సవాలలో ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, రైతుబంధు రైతు బీమా తో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలను కాపాడుకుంటున్న ప్రభుత్వానికి రుణపడి ఉండాలని, రైతు అభివద్ధి రాష్ట్ర అభివద్ధిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె శశాంక మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఏం వస్తది అన్న 9 సంవత్సరాల అభివద్దే నాంది అని, రైతులు పంటల సాగులో గరిష్టంగా జిల్లాలో పెరిగిందని, 2లక్షల 93 వేల నుండి 445 వేల ఎకరాల్లో సాగులోకి వచ్చాయని, సాగు విస్తీర్ణం పెరిగిందని, వినూత్న వ్యవసాయ పద్ధతులతో రైతాంగానికి ప్రభుత్వం విశిష్ట కషిని అందిస్తుందని రైతుల కోసం ప్రయోగాత్మక పథకాలు ప్రవేశపెడుతుందని తెలంగాణ ప్రభుత్వం లో రైతులు అభివద్ధి చెందారని కలెక్టర్ అన్నారు.

తెలంగాణ సాంస్కతిక సారథి మహబూబాబాద్ జిల్లా కళాకారులు, బొడ్డు కుమారస్వామి గౌరారపు యుగేందర్,బక్కి యాదయ్య, పి.బిక్షపతి, చెడుపాక కవితలు రైతుల అభివద్ధి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రయోగాత్మకమైన సంక్షేమ రైతు పథకాలపై ఆలపించిన గీతాలు ఎంతగానో రైతులను ప్రజలను ఎంతగానో పరవశింపజేశాయి. ఈ రైతు దినోత్సవం వేడుకల్లో పి ఏ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు, ఆర్డీవో ఎల్ రమేష్, ఎం ఆర్ ఓ నాగేంద్ర ప్రసాద్, ఏవో కుమార్ యాదవ్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యం : ఎంపీ, ఎమ్మెల్సీ

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు కేసిఆర్ పెద్దపీట వేసిందని మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్ అన్నారు మండలంలోని మెల్లికుదురు రైతు వేదిక మునిగల వీడు ముప్పారం నాగారం ఎర్రబెల్లి గూడెంగ్రామాలలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్ అధ్యక్షతన రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండలంలో ఆయా గ్రామాల రైతువేదికలలో ముఖ్య అతిథులుగా ఎంపీ మాలోతు కవిత ఎమ్మెల్సీ తక్కెనపల్లి రవీంద్రరావు జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు పాల్గొని మాట్లాడారు మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో తాసిల్దార్ యోగేశ్వరరావు పనికిలవేడు రైతు వేదికలో ఎంపీడీవో శేషాద్రి ఆలేరు రైతు వేదికలో డిప్యూటీ తహసిల్దారు తరగని చిన్న ముప్పారం రైతు వేదికలో ఎంపీఓ బండారు పార్థసారథి వీరు కోఆర్డినేటర్ వ్యవహరించి రైతు దినోత్సవం విజయవంతం చేసేందుకు కృషి చేశారు. మొదటగా వేశారంగానికి వ్యవసాయ రంగం ఎలా అభివృద్ధి చెందింది. ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటి అని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతన్నల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగిందని అన్నారు. గతంలో వ్యవసాయ రంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. పోరాడే సాధించుకున్న తెలంగాణలో రైతుల అభివద్ధికి పెద్దపీట వేయాలని కోట్ల రూపాయల నిధులతో రైతు ఆర్థికంగా ఎదగడం కోసం పెట్టుబడి సహాయంగా ఎకరాకు పదివేల రూపాయలు రేషన్ చేసుకునేందుకు ఉచిత విద్యుత్తు రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే రైతు బంధు ఐదు లక్షల రూపాయలు ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల కోసం నిరంతరం గురించి చేస్తున్నారని రైతుల వ్యవసాయ సేద్యం చేసుకుందామంటే గతంలో నీరు లేక రైతు కొద్దిపాటి మాత్రమే పొలం అంట వేసేవారని అన్నారు కేసీఆర్ కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి



కాలల ద్వారా నిర్దేశించి చెరువులోకి నీరు వదిలిపెట్టిన తర్వాత ప్రతి రైతు తనకున్నటువంటి భూమిని బండలను గుట్టలను చెట్లు లేకుండా సాఫ్ చేసి మొత్తం వ్యవసాయ రంగానికి సేద్యం చేసుకుని ఒక్కొక్క రైతు ఆరింతలుగా పంటలు సాగు చేస్తున్నారన్నారు దీంతో పండించినటువంటి పంట ఎక్కువ మొత్తంలో దిగుబడి వచ్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు కల్పించి వారికి మద్దతు తెలుపుతున్నారని అన్నారు ఈ రోజు రైతుకు ఉన్నటువంటి భూమి రేట్లు కూడా పెరిగాయా అని అన్నారు ఇది అన్నిటికి కేసీఆర్ ఏ అభివద్ధికి ప్రతి ఇంటికి వరంల కల్పించిన వ్యక్తి అని అన్నారు ఎంత పెద్ద మొత్తంలో రైతు కోసం చేసినటువంటి సేవలు రైతు కోసం చేసినటువంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా కూడా లేవని అన్నారు దేశం నాలుగు మూలల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపే చూస్తున్నారని తెలిపారు గత ప్రభుత్వాలు పాలకులు, రైతుల కోసం ఏనాడు కూడా ఆలోచించిన దాఖలు లేవని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు యాదగిరిరెడ్డి మల్లాని నవీన్ రావు చీకటి ప్రవీణ్ రేణుక శ్రీనివాస్ గాయపు జయపాల్ రెడ్డి బొమ్మర అశోక్ గౌడ్ వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్లు కాసం వెంకటేశ్వర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి ఆయా రైతు వేదికల ఏఈవోలు పాల్గొన్నారు.

చల్వాయిలో మొదలైన బడిబాట

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు, కరివేద సమ్మిరెడ్డి ల ఆధ్వర్యంలో ములుగు జిల్లా విద్యా శాఖ జయశంకర్ బడిబాట కార్యక్రమం శనివారం ర్యాలీతో ప్రారంభమైనది. ఈ బడి బాట ర్యాలీని గ్రామ సర్పంచ్ ఈసం సమ్మయ్య జెండా ఊపి ప్రారంభించారు.పాఠశాలల ఉపాధ్యాయులు జట్లుగా విడిపోయి చల్వాయి గ్రామంలోని విద్యార్థుల గహాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొని ఉన్న వసతులను,విద్యా సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ,పాఠశాలల్లో నెలకొని ఉన్న సౌకర్యాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేయడం జరుగుతోంది.గ్రామంలో విద్యా సర్వే నిర్వహిస్తూ పాఠశాలకు రాకుండా ఉన్న విద్యార్థులను గుర్తించి,కొత్తగా ప్రవేశాలు నమోదు చేయడం జరుగుతోంది.గత సంవత్సరం వేర్వేరు పాఠశాలల్లో చదివిన వివిధ తరగతుల విద్యార్థుల ప్రవేశాలు కూడా చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో చల్వాయి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, దామరాజు సమ్మయ్య,బూతుర్కారి శ్యామ్ సుందర్ రెడ్డి,శ్రీరాముల శ్రీనివాసరావు, అందె రమాదేవి,సుతారి మురళీధర్, భూక్య సరిత,పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి,అంగన్వాడి టీచర్ అరుణాదేవి గ్రామస్తులు పాల్గొన్నారు.

నవదంపతులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని కన్నవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన యరసంగి వెంకటనారాయణ-కళావతి దంపతుల కుమారుని వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి నవ వధూవరులు ప్రవీణ్- శ్రీ వర్షా దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం

మండలంలోని నామాలపాడు గ్రామానికి చెందిన రియాజ్ వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలు అందజేసి నవ వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని గంధంపల్లి గ్రామంలో గల సమ్మక్క-సారలమ్మ ఆలయ పూజారికి నూతన గహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, బొగ్గారపు నాగేశ్వరరావు, మడుగు సాంబమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా ఉంది

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తమ ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాలుగా అండగా నిలిచిందన్నారు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తూ సాగునీరును పుష్కలంగా అందిస్తూ రైతుబంధు అందిస్తూ ప్రతి రైతు భరోసాకు రైతు భీమా ఇస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నది ఇక ముందు కూడా తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి గానే ఉంటుందన్నారు ఈ సందర్భంగా పంటల ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి సాధించిన ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు.అంతకుముందు బొద్దుగొండ గ్రామ సెంటర్లో బొద్దుగొండ కొల్లాపురం ప్రజలుఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు మండలంలోని భూపతి పేట, పోనుగొడు, గూడూర్ గుండెంగా, వ్యవసాయ క్లస్టర్ల లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. క్లస్టర్ లవారిగా హాజరైన రైతులకు భోజనం సౌకర్యం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, జడ్పిటిసి గుగులోత్ సుచిత్ర, జెడ్పి కోఆప్షన్ నెంబర్ కాసిం ,కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మాలతి దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారి సూర్యనారాయణ వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, తాసిల్దార్ అశోక్ కుమార్, పిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి ,మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ రాకేష్, గుండెంగా నోడల్ అధికారులు ఎంపీడీవో రోజా రాణి, పొనుగొడు నోడల్ అధికారి డిటి నాగరాజు, గూడూరు మండల అధికారి డిటిడిఓ ఎర్రయ్య, భూపతి పేట నోడల్ అధికారి పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ రాజలింగం, అధిక సంఖ్యలో రైతులు, ఆయా శాఖల ఉద్యోగులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

డీలర్ల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మండల పట్టణ కేంద్రం పరిధిలోని రేషన్ డీలర్ లందరూ తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ పిలుపు మేరకు శనివారం రేషన్ షాపులు బంద్ చేశారు.ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం లో తొర్రూర్ డివిజన్,మండల రేషన్ డీలర్లు కాంతాల సోమిరెడ్డి, గురుజాల సోమిరెడ్డిలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం లేక జీవనం కొనసాగించడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం వెంటనే ప్రకటించాలని, హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరించాలని, బియ్యం దిగుమతిలో సరైన తూకం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రేషన్ బియ్యం అమ్మడం వల్ల అప్పుల పాలవుతున్నామని, తమ సమస్యలను జూన్ 5వ తారీకులోగా నెరవేర్చనిలేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలు,ర్యాలీలు ఉద్రిక్తంగా నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడెల్లి రామచంద్రు, పంజాల రంగయ్య, సముద్రాల శ్రీనివాస్,పందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.


ఉత్తమ పోలీసు అధికారిగా డీఎస్పీ రఘు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డిఎస్పి రఘు ఉత్తమ పోలీసు అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన,స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ నుండి ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎంపీ మాలోతు కవిత, ఎస్పీ శరచంద్ర పవర్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ



ఈనెల 5,6 తేదీలలో ఖమ్మంలో జరిగే పివైఎల్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలకు యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పివైఎల్ మండల నాయకులు,ముస్మి ఉపసర్పంచ్ పూనెం మోహన్ రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పివైఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువశక్తి కీలకమైనదన్నారు. నేడు దేశ జనాభాలో యువశక్తి 60 కోట్లకు పైనే ఉందన్నారు. యువశక్తి సామర్థ్యాలను వినియోగించుకోవడంలో పాలకులు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంచేస్తూ పాలకవర్గ విధానాల ఫలితంగా నిరుద్యోగం ఆవరించిదేశ యువ తరాన్ని పట్టిపీడుస్తుందన్నారు. ప్రజాస్వామిక ప్రజాతంత్ర విలువల పునాది మీద ఎదగాల్సిన యువత పాశ్చాత్య సంస్కతి భూస్వామ్య సంస్కతిక విలువల విషవలయంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. విప్లవకర సామాజిక ఉద్యమాల లో భాగస్వామ్యం కావడం నేటి యువత తక్షణ కర్తవ్యం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు సంజీవరావు, నరేష్, గట్టి సాంబయ్య, నరసయ్య, జయంత్, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రైతు ఎదుగుదలే దేశం ఎదుగుదల

ఉషా దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



రైతు ఎదుగుదలే దేశం, రాష్ట్రం ఎదుగుదలకు దోహదపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను, గూడూరు, విసునూరు, చెన్నూరు, ముత్తారం, వావిలాల రైతు వేదికల వద్ద క్లస్టర్ల వారిగా రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉష దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న రైతు సంక్షేమమే దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. మిషన్ కాకతీయలో చెరువులను అభివద్ధి చేశామని, రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. రైతు బంధు, రైతు భీమా పథకాలతో రైతులకు తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబాలకు రైతు భీమా సొమ్మును అందించి అండగానిలిచామన్నారు. రైతులందరూ సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, దశాబ్ది ఉత్సవాల ప్రత్యేక అధికారులు, జిల్లా ఆర్టిఏ శ్రీనివాసరావు, ఏపీడి నూరొద్దీన్, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, వ్యవసాయ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మి, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల చైర్మన్లు అశోక్ రెడ్డి, గోనె మైసిరెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణుతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్లు, ఏఈఓ లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేయాలి

రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

సీతారాముల ఆలయ నిర్మాణ పనులను సరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని వల్మీడి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి గుట్టపైన జరుగుతున్న టూరిజం పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.మంత్రి వెంట దేవస్థాన చైర్మన్ వీరమల్ల జైహింద్, సర్పంచ్ కత్తి సైదులు,ఎంపీటీసీ తాల్ల సోమనారాయణ, ఉప సర్పంచ్ నీరటి సోమయ్య ఆలయ ధర్మకర్తలు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంగ సైదులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 4 జూన్ 2023

నూతన అదనపు కలెక్టర్‌గా...

రోహిత్ సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా నూతన అదనపు (రెవిన్యూ) కలెక్టర్ గా హైదరాబాద్ కు చెందిన బి.రోహిత్ సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉస్మానియా ఇంజనీరింగ్ యూనివర్సిటీ కళాశాలలో ఇంజనీరింగ్ చదివిన ఆయన గ్రూప్ వన్ సర్వీస్ లో మూడో ర్యాంకు సాధించారు. ఇంతకుముందు నల్గొండ, మిర్యాలగూడలో పనిచేశారు. గతంలో ఇండియన్ ఆర్మీకి కూడా ఎంపికయ్యారు.



ఘనంగా మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను నియోజక వర్గ కేంద్రంలో శనివారం బేడ బుడిగ జంగాల జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి ఆదేశానుసారం, బేడ బుడిగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి పాసర్లపూడి లక్ష్మీ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంత్రి హరీష్ రావు పుట్టిన రోజు పురస్కరించుకొని పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలక్రిష్ణ, నాగార్జున, శేఖర్, చెన్నమల్లు, పాపయ్య, ప్రసాద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల

జనహృదయనేత అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను హరీష్ రావు యువ సేన ఆధ్వర్యంలో బంజారా సేవా సమితి స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థులకుఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. హరీష్ అన్న సేవా సమితి రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుండాల మల్లేష్ ఆదేశాల మేరకు హరీష్ రావు యువ సేన జిల్లా కో- ఆర్డినేటర్ షేక్ యాకూబ్ పాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భూక్యా రామ్ సింగ్, నియోజకవర్గ హరీష్ అన్న సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్, పాషా, ఖలీల్, భరత్ పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-జఫర్‌గడ్

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని నియోజవర్గ కాంగ్రెస్ ఏఐ పిసి నేత బొల్లెపల్లి కష్ణ పేర్కొన్నారు. మండలంలోని కూనూర్, ఉప్పుగల్లు, తమ్మడపల్లి ఐ, తిమ్మంపేట గ్రామాలలో శనివారం జోడోయాత్ర అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేశారు. ముఖ్యఅతిథిగా కష్ణ హాజరై మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం దొరల ప్రభుత్వం అని అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని అన్నారు. ఉప్పుగల్లు గ్రామంలో నిర్మించిన రిజర్వాయర్ చుట్టుపక్కల గ్రామాలకు నీరు ఇవ్వకుండా పాలకుర్తి నియోజకవర్గం నీళ్ళు తీసుకుపోతుంటే, స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. రావు కాంగ్రెస్ ప్రభుత్వంలో కౌలు రైతులకు రైతుబంధుస్తామని తెలియజేశారు. దళిత బంధు పథకంలో దళితులను మోసం చేస్తూ దళితుల దగ్గర లక్షల్లో కమిషన్ తీసుకున్నది వాస్తవం కాదా అని తెలియజేశారు. అవినీతి ప్రభుత్వం పోవాలని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంధ్య శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రంగరాయగూడెం గ్రామ పంటపొలాల్లో పచ్చిక మేస్తూ విద్యుత్ షాక్ కు గురై ఓ గేదే మతి చెందింది. దీంతో రైతు షేక్ ఖరీం తెలిపిన వివరాలు ప్రకారం పంట పొలాల సమీపంలో విద్యుత్ శాఖ వారు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమీపాన పచ్చిక మేయడానికి వెళ్లిన గేదె విద్యుత్తు షాకుకు గురై సంఘటన స్థలంలోనే మరణించిందని వాపోయాడు. దీంతో సుమారు లక్షకు పైగా నష్టం వాటిల్లిందని ఆవేదన చెందారు. ఈ పాడిపైనే జీవనాధారం సాగించే తన కుటుంబం ఆధారం కోల్పోయిందని విద్యుత్ శాఖ, ప్రభుత్వం సంయుక్తంగా ఆదుకోవాలని రైతు, నాయకులు, విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతీ విద్యార్థి బడిలో ఉండాలి : సర్పంచ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఐదేండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ బడిలో చేర్పించాలని మండలంలోని నమిలిగొండ గ్రామ సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో ప్రతీ విద్యార్థికి మౌళిక సదుపాయాలు కల్పిస్తూ, చక్కని ఆంగ్ల భాషలో విద్యను బోధిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలని సర్కారు బడికి పంపించాలనిబడిబాటలో భాగంగా విద్యార్థుల పేర్లను సేకరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి గుడి నిర్మాణ శంకుస్థాపన

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని రామచంద్రాపురంలో గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు,యాదవ సంఘ నాయకులు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిన లింగయ్య, నద్దునూరి లింగయ్య, తొట్టి కట్టమల్లు, ఉప్పలయ్య, భద్రయ్య, దూదిమెట్ల మోహనరావు, లింగుస్వామి, అనిల్, నర్సయ్య, బుర్ర సతీష్, రాజేష్, రామకష్ణ, రాములు, శ్రీను, సోమయ్య, లింగయ్య, నరాల లింగుస్వామి పాల్గొన్నారు.

సర్కారు బడిలోనే సకల సౌకర్యాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి గూడెం మేచరాజు పల్లి గ్రామాల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మేచారాజు పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం చాగంటి స్వామి ఎంఈఓ గుగులోతు రాము పాల్గొని ఇంటింటికి తిరిగి పిల్లల్ని ప్రభుత్వ బడుల చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నావని ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచటానికి ప్రభుత్వం ప్రత్యేకంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు బడిబాట షెడ్యూల్ మేరకు ప్రతి పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు ప్రారంభంలో పై ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు విద్యార్థుల పంపిణీకి అందుబాటులో రానున్నాయని చెప్పారు. మండలంలోని మునిగల వీడు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ నల్లని నవీన్ రావ్ ఎంపీడీవో కే శేషాద్రిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హెచ్ఎం సంపత్రావు, ఉపాధ్యాయులు శశి కుమార్, రమేష్ దేవన్న సీఆర్పిలు ఆశోద భాస్కర్ రావు. కవిత జంపాల కవిత బొడ్డు వీరస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-ములుగు

పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ విజయమ్మ ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు ఎంపీపీ శ్రీదేవి సుధీర్, జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఎంపీపీ శ్రీదేవి సుధీర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, డీఈఓ కార్యాలయ కోఆర్డినేటర్లు, స్థానిక మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులులతో కలిసి ఎంపీపీ, డీఈఓ బడిబాటలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డిసిఇబి కార్యదర్శి ఎన్నం విజయమ్మ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, రాజు, సాంబయ్య, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజన, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వన్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

ఏమీ సాధించారని రైతు ఉత్సవాలు..?

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరి మధు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రైతులు ఏమి సాధించారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వేడుకలు నిర్వహించుకుంటున్నారని సిపిఎం అనుబంధ తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరి మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల రైతాంగానికి జీవనాధారమైన బయ్యారం పెద్ద చెరువు తూముల ద్వారా నీరు వధాగా పోతుందని ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. రైతులు, రైతు సంఘాల నాయకులు ఎన్నిసార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ నిమ్మకు నీరుతినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అకాల వర్షాల కారణంగా బయ్యారం పెద్ద చెరువులో 9 అడుగులకు చేరుకున్న నీరును వధాగా బయటికి వదిలేయడం రైతాంగానికి తీవ్ర నష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏ విధంగా రైతు ఉత్సవాలను జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. మండల రైతాంగాన్ని పట్టించుకునే నాధుడు కరువయ్యారని, బయ్యారం పెద్ద చెరువు కాలువలకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఎన్నిసార్లు విన్న వించుకున్న నేటి వరకు పెద్ద చెరువు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మినీ రిజర్వాయర్‌గా బయ్యారం పెద్ద చెరువును తీర్చిదిద్దుతామని ప్రగల్భాలు పలికిన ప్రజా ప్రతినిధుల హామీలు ఏమయ్యాయన్నారు. ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు ఎంతో మంది రైతులు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ప్రకటించి రెండు నెలలు కావస్తున్న ఇప్పటికి రైతుల ఖాతాలలో డబ్బులు పడలేదని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, దళితులకి మూడు ఎకరాల భూమి, రుణమాఫీ, ఉద్యోగుల భర్తీ ఏమైందని, చివరికి పరీక్షల లీక్ పేరుతో చదువుకున్న నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేశారని, మరి కేసీఆర్ పాలనలో ఏ వర్గం సంతోషంగా ఉందో చెప్పాలని దశాబ్ద ఉత్సవాలు ఏం సాధించినందుకో చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త అడ్మిషన్లు పెంచాలి

జి.పాణిని జిల్లా విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ పాఠశాలలో కొత్త అడ్మిషన్లు పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి గొండి దివాకర్ అధ్యక్షతన నిర్వహించగా, ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ముఖ్య అతిథిగా హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం డీఈవో గారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరూ మరియు ఉపాధ్యాయ బందం అంకిత భావంతో పనిచేసి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇంటింటి సర్వే చేసి బడి ఈడు పిల్లలను, బడి బయట ఉన్నటువంటి పిల్లలను గుర్తించి వీఈఆర్ రిజిస్టర్ నమోదు అప్డేట్ చేయాలని సూచించారు. మరియు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను, మన ఊరు -మనబడి అభివద్ధిని, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ, రెండు జతల ఏకరూప దుస్తులు మరియు అర్హత గల విద్యార్థులకు ఉపకార వేతనాలు వంటి సదుపాయాలను ప్రజల దష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో అడ్మిషన్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం, సన్న బియ్యం పోషకాలతో కూడిన ఉచిత మధ్యాహ్న భోజనం, మన ఊరు మన బడి పథకంలో చేసిన అభివద్ధి డిజిటల్ క్లాస్ రూమ్ గూర్చి ప్రజలకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, రాజు, సాంబయ్య, మండల విద్యాశాఖ అధికారి గొండి దివాకర్, స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నా మేరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం, ఉపాధ్యాయ బందం, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది విష్ణు, బిక్షపతి, చందు డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్,లఅంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్చనీయాంశమైన 'నవతెలంగాణ' వార్త



నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రంలో రైతు ప్రభుత్వం అధికారంలో ఉందని తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత రైతుల ఆర్థిక స్థితిగతులు పంటల దిగుబడులు మార్కెటింగ్ అమ్మకాలు కొనుగోళ్ల వంటి పరిస్థితులు చూస్తే అర్థమవుతుందని మండల వ్యవసాయ అధికారి ఎస్.చేరాలు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలోని గంపోనిగూడెం, తిమ్మంపేట, రాజుపేట, కత్తిగూడెం క్లస్టర్లలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు ఆయా క్లస్టర్ల ఇంచార్జ్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. శనివారం 'నవతెలంగాణ జిల్లా టాబ్లాయిడ్‌లో వచ్చిన 'నామమాత్రంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం' ఆసక్తి చూపని ప్రజలు' వార్త అధికారులు అధికార పార్టీ నాయకుల్లో గుబులు రేకిత్తించంది. దీంతో శనివారం రెండవ రోజు జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో రైతు వేధికల్లో జరిగిన కార్యక్రమానికి అధికారులు, అధికార పార్టీల నాయకులు పోటీలు పడి జన సమీకరణ చేయడంతో పాటు మండల కేంద్రంలో 50 ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ఏఓఎస్ చేరాలు, ఏఈఓ మౌనిక, తిమ్మంపేటలో ఏఈవో గాయత్రి నోడల్ అధికారి ఎంపిడీఓ శ్రీధర్, రాజుపేటలో ఏఈఓ భవాని నోడల్ అధికారి తహసీల్దార్ వై.శ్రీనివాసులు, కత్తిగూడెంలో ఏఈఓ ఆక మహేష్ నోడల్ అధికారి తుల రవిల ఆధ్వర్యంలో రైతులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో గడచిన తొమ్మిది సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని ప్రాజెక్టుల వివరాలను వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగా రైతుల పరిస్తితి ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తర్వత వ్యవసాయ రంగంలో జరిగిన ప్రగతిని ముఖ్యమంత్రి సందేశాన్ని ఏఈవోలు రైతులకు చదివి వినిపించారు. అనంతరం రైతులతో కలిసి అధికారపార్టీ నాయకులు అధికారులు సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి వేణుమాదవ్, పంచాయతీ కార్యదర్శులు హీరునాయక్, అజ్మత్, తాటి దేవిప్రియ, ఉపేంద్ర, శ్రావణ్ కుమార్, స్వప్న, రూప్ సింగ్, సుదర్శన్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పచ్చా శేషగిరి రావు, ఉప్పుటూరి లలితమ్మ, సొసైటీ చైర్మన్ తోట రమేష్, ఆత్మ మాజీ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ వైకుంఠం, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, సొసైటీ డైరెక్టర్లు నర్రా శ్రీధర్, లక్ష్మణరావు, నర్సయ్య ఆదినారాయణ, రాంబాబు, రాజమల్ల సుకుమార్, సుజన, సంపత్, రవికుమార్, రాంబాబు, రైతుబంధు కోఆర్డినేటర్ నర్సింహారావు, శానం నరేందర్, మదార్ సాహెబ్, వీరస్వామి, రైతులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించని సంబరాలు

నవతెలంగాణ-గార్ల

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించ కుండ, ఇటివల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న అన్నారు.మండల కేంద్రం లో శనివారం జరిగిన అ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం ఉత్సవాల పేరుతో రైతు పండుగ చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటుందని విమర్శించారు.రైతులకు కష్టపడి పండించిన పంటలను నెలల కొద్ది కొనుగోలు కేంద్రాలలో ఆరబోసి వర్షాలకు తడిసి కాంటాలైన కూడా తరలించకపోవడంతో ధాన్యం బస్తాలు చూసి రైతులు పడ్డ బాధలు వర్ణతీతమైందని అన్నారు. ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ చేయలేదని, ఉచితంగా ఎరువులు ఇస్తామన్న హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలైనా ఇవ్వలేదని, రైతులు పెట్టుబడి కి తెచ్చిన అప్పులు తీర్చలేక రాష్ట్రంలో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పక్క రాష్ట్రం కు వెళ్ళి సియం కేసీఆర్ అక్కడ రైతులకు సహాయం చేశారని ఎద్దేవా చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో పేపర్ల ప్రకటనల పేరుతో ప్రజల సొమ్మును వధా చేస్తున్నారని దిని వలన రైతులకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు సంపత్, సురేందర్, వెంకన్న, సురేష్, అఖిల్ ,బాణాత్ సంపత్, చందు తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం ప్రభుత్వం ఆడుతున్న భూటకం

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు దినోత్సవం ప్రభుత్వం ఆడుతున్న ఓ బూటకమని అందుకే ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ కార్యక్రమానికి హజరు కావడం లేదని మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, రైతులకు అందుస్తామన్న 26 లక్షల మెట్రిక్ టన్నుల ఉచిత ఎరువులు పంపిణీ చేయలేదని, 30 శాతం మంది రైతులకు భూ పట్టాలు చేయలేదని,పోడు రైతులకు పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు.గత సంవత్సరం నుండి రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వలేదని, విత్తనాలపై రైతులకు అందిస్తున్న సబ్సిడీ ని ఎత్తి వేశారని ఆవేదన వెలిబుచ్చారు.వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ పనిముట్లు, యంత్ర లక్ష్మీ పథకాన్ని ఎత్తి వేశారని,ఆకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు పది వేల నష్టపరిహారం చెల్లించకుండా రైతు దినోత్సవం నిర్వహించడం ఎన్నికలలో రైతుల లబ్ధి పొందడానికే అని రైతు లు గమనించాలని కోరారు.ఇల్లందు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నిర్మించి రైతుల కు సాగునీరు అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు.

ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని కేసముద్రం విలేజ్ రైతు వేదిక వద్ద రైతు సదస్సు సమావేశానికి కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబుబబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ గత 75 సంవత్సరాల కాలం నుండి రైతులకు ఏమి చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చేంతవరకు పోరా టం చేసి రాష్ట్రాన్ని సాధించి తొమ్మిది సంవత్సరాల కాలంలో భారత దేశంలోనే 30 రాష్ట్రాల ప్రగతి కంటే తెలంగాణ రాష్ట్రంలో చేసిన ప్రగతి చాలా అద్భుతం అని కొనియాడారు. అంతేకాకుండారైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు, రైతులకు సబ్సిడీ ఎరువులు, రైతు బంధు బరువు దింపడం కోసం ఎరువులు సబ్సిడీ రూపంలో అందజేసి అంతేకాకుండా భూ అంతర్భాగంలో ఉన్న జలం ఉబికి వచ్చేలా కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా వానాకాలం, యాసంగి రెండు కాలాలలో ఊరు పక్కనున్న చెరువులన్నీ నిండుకుండ లాగా ఆకాశాన్ని అంటుకున్నట్లుగానే కనిపిస్తూ ఉన్నాయి. రైతులకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కేసీఆర్ రైతు బిడ్డగా రైతు శ్రమ తెలిసిన వ్యక్తిగా రైతుల యొక్క కష్టసుఖాలు పాలుపంచుకోవడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజ్యం చేయడమే కేసీఆర్ ముఖ్య ఉద్దేశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సన్యాసయా, మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, కేసముద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్ కే సముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ కే సముద్రం వ్యవసాయ అధికారి వెంకన్న నాయక జ ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమ మే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-గార్ల

అన్న దాతలకు పంట రుణాలు, రైతు బంధు, రైతు భీమా పథకాలను ప్రవేశపెట్టి రైతుల సంక్షేమ మే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్‌లు అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక రైతు వేదికలో శనివారం మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు,పోచారం రైతు వేదికలో సర్పంచ్ భూక్య మోతీలాల్, శేరిపురం రైతు వేదికలో సర్పంచ్ డి.సక్రుల అధ్యక్షతన జరిగిన రైతు దినోత్సవ వేడుకలలో వారు మాట్లాడారు. పంటలకు సహాయంగా రెండు విడతల్లో రైతు బంధు అందిస్తున్నారని, 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత సియం కేసీఆర్‌దే అని అన్నారు. ఆంధ్ర పాలకుల పాలనలో భీడు బారిన భూములలో స్వరాష్ట్ర పాలనలో ప్రాజెక్టు లు కట్టించడం, మిషన్ కాకతీయ చెరువుల ద్వారా సాగునీటి వసతులను మెరుగు పరచి పంట భూములకు నీరు అందించారని తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యాన్ని 2060 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లించడం, రైతుల రుణాల మాఫి, పంటల విస్తీర్ణం పెంచడం వంటి రైతు ప్రయోజనాల కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సాధ్యం అయ్యాయని స్పష్టం చేశారు. రైతుల కు పచ్చరోట్ట విత్తనాలు సబ్సిడీ పై రైతు లకు అందిస్తుందని,ప్రభుత్వం అయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ సబ్సిడీ అందిస్తుందని ఎవో కె.రామారావు అన్నారు. నాటు అవసరం లేకుండా నేరుగా విత్తనాలు వెదజల్లే పద్ధతి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.నేలను గుల్ల బారి దున్ని విత్తనాలు చల్లుకో వాలని దిని ద్వారా రైతులకు ఖర్చు, సమయం ఆదా అవుతుందని మరిన్ని వివరాలకు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు. ముందుగా స్థానిక నెహ్రూ సెంటర్ నుండి రైతు వేదిక వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నూనావత్ జ్యోతి, భూక్య భారతీ, భూక్య బుజ్జి,భూక్య కమిలి, బానోత్ లావణ్య, గుగులోత్ తారాబాయి,బి.ఉషా,రత్నావత్ శంకర్, బి.శ్రీను, ఎంపిటీసి యం.సుగుణ దేవి,కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్, ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ జి.లక్ష్మణ్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పి.రాధాకష్ణ, రైతులు జి.రాజారావు, జిలాని, బి.లక్ష్మారెడ్డి, పి.వీరారెడ్డి, ఐ.వెంకటరెడ్డి, భాస్కర్ రావు,యం.శ్రీనివాస్, ఎఇవోలు ఉన్నారు.

సంబురంగా రైతు దినోత్సవం : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో వ్యవసాయ విస్తారంగా ఉందని రైతులకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం రైతుల కష్టాలు తీరుస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్ అన్నారు.శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మన తెలంగాణ దేశానికి అన్నపూర్ణ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సంక్షేమం కోసం రైతు బీమా, రైతు బంధు పథకం పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు.ఆయిల్ ఫామ్ సాగు కోసం సబ్సిడీ ఇస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులు తో ఎక్కువ పంటలు పండించి రైతులు అధిక దిగుబడి వచ్చేలా ఈసారి పంటలు పండించాలని రైతులకు సూచించారు.ఈ సమావేశంలో తహసిల్దార్ మంజుల, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కూరెళ్ళ రామాచారి ఏఓ కళ్యాణి, రైతులు మహిళా రైతులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు అన్నారు. శనివారం పాలకుర్తి, చెన్నూరు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవమైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత నిస్తుందని, మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలలను సుందరీకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ సర్పంచ్ పుష్కారి పార్వతి రాజేశ్వర రావు, విద్యాశాఖ నోడల్ అధికారి యాకయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, పోతుగంటి నరసయ్య, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్‌లతోపాటు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులకు నట్వర్ చేసిన సేవలు మరువలేనివి

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

కార్మిక రంగానికి కార్మిక నాయకుడుగా స్వర్గీయ మాదుగుల నట్వర్ చేసిన సేవలు మరువలేనివని బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ స్వర్గీయ మాదుగుల నట్వర్ రెండవ వర్ధంతి సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్వర్ కార్మికునిగా ఎదిగి, ప్రజలకు సేవ చేసేందుకు ప్రజాప్రతినిగా ఎన్నికై ప్రజలకు ఎనలేని సేవ చేశాడని గుర్తు చేశారు. ఆయన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ సంఘం డివిజన్ అధ్యక్షుడు రాజు, నాయకులు పాలిసెట్టి శ్రీనివాస్, మాలిక్, దుంపల వెనుసాగర్,యాకేందర్, సాయి ముఖేష్, మహేష్, కుమార్,సాయి పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్

నవతెలంగాణ-తొర్రూరు

మారుమూల గ్రామాలలో ప్రజలందరికీ ఆరోగ్యం అందజేస్తే సంపూర్ణ ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్లె దవాఖాన లో పని చేస్తున్న వైద్యాధికారులు, మరియు ఎం ఎల్ హెచ్‌పిలకు వారు నిర్వర్తించే విధులు ,లక్ష్యాలను వివిధ అంశాలపై జాతీయ ఆరోగ్య కార్య క్రమాలపై సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్లు దశ దిశ నిర్దేశించారు. ఇందులో జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీశ్ రాజ్ మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లో కూడా అందరకీ ఆరోగ్యం అందజేస్తే ఆరోగ్య సమాజం ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబరీష్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్, డాక్టర్ సుధీర్ రెడ్డి, పిఓ డాక్టర్ బిందు శ్రీ, హెచ్ఐవి, ఎయిడ్స్, లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్, రుకముద్దిన్, మెడికల్ ఆఫీసర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జ్వాలితా, డాక్టర్ మానస, డివిజన్ లోని అన్ని పల్లె దవాఖాన (హెల్త్ వెల్నెస్ సెంటర్స్) ఆయుష్ డాక్టర్లు, జిల్లా ఎన్ సి డి సూపర్ వైజర్ రమేశ్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి

నవతెలంగాణ-చిన్నగూడూరు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి అన్నారు. శనివారం శనివారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో రైతు వేదికపై రైతు దినోత్సవ సంబరాలు, తెలంగాణ ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించరు. ఈ సభకు అధ్యక్షతగా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మంగపతి రావు వ్యవహరించగా ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడార్సు. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగుతుందన్నారు. మిషన్ కాకతీయ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి చెరువు, కుంట పూడికతీత కార్యక్రమం చేపట్టి చెరువులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి గోదావరి కష్ణా జలాలు సముద్రం పాలు కాకుండా దారి మళ్లించి లక్షల ఎకరాల భూములకు నీళ్ళు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అని అన్నారు. రైతు బాగు కోసం రైతు బంధు, రైతు బీమా, రుణాలు, సబ్సిడీపై విత్తనాలు, రైతు ఆగ్రో స్ ఫర్టిలైజర్ షాపులను, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు పక్షాన నిలిచిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. అభివద్ధికి మారుపేరైన బీఆర్ఎస్ పాలననే తెలంగాణ ప్రజలు మళ్ళీ విశ్వసించనున్నారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సభా వేదికపై 2014 నుండి 2023 వరకు జరిగిన అభివద్ధి పనులను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్, కార్యక్రమ నిర్వహణ ప్రత్యేక అధికారి విజయకుమార్, సర్పంచ్ బీసు పూలమ్మ మల్లేష్, ఎంపీటీసీ భర్తపురం ఉదయమ్మ కొమిరెల్లి, మండల కో ఆప్షన్స్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, ఐదు గ్రామాల సర్పంచులు, రైతు కోఆర్డినేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధారాసింగ్, చెన్నయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాములు, ఐదు గ్రామాల నుంచి రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ

నవతెలంగాణ-కొత్తగూడ

వ్యవసాయ రంగంలో నూతన ఒరువడిలను సష్టిస్తూ మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా నిలుస్తుందని తహసిల్దార్ చందా నరేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని కొత్తగూడ, బత్తులపల్లి, సాదిరెడ్డిపల్లి, పోగుళ్లపల్లి,ఏదుల్లపల్లి క్లస్టర్లలోని రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ రైతు దినోత్సవంకి ఆయా గ్రామ పంచాయతీల నుండి రైతులు ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను సుందరంగా అలంకరించి డీజే పాటలతో నత్యాలతోసంబరాలు చేసుకుంటూ రైతు వేదికల వద్దకు చేరుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా రైతు దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. అనంతరం తహసిల్దార్ నరేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. రైతులు ఆనందంగా ఉంటేనే సమాజం బాగుంటుందని సమాజం బాగుంటేనే మనమంతా బాగుంటామని అన్నారు. రైతన్నకు కష్టం వస్తే ఆపదలో ఆదుకోవడంలో మనం ముందు వరుసలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్,ఎంపీడీఓ భారతి,విద్యుత్ శాఖ ఏఈ సురేష్, ఎంపీఓ సత్యనారాయణ,ఏఓ జక్కుల ఉదయ్,నాయబ్ తహసీల్దార్ నర్సయ్య, ఏఈఓలు రాజు, అరవింద్, యశ్వంత్, వినోద్ లతోపాటు పిఎసిఎస్ డైరెక్టర్లు , ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పీవైఎల్ జిల్లా అధ్యక్షులు వీరభద్రం

నవతెలంగాణ-బయ్యారం

ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)తెలంగాణ రాష్ట్ర 2 వ, మహాసభలు జూన్ 5, 6 తారీకులలో ఖమ్మం పట్టణంలో జరుగుతాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు యువజన భారీ ప్రదర్శన అనంతరం భక్తు రామదాసు కళాక్షేత్రంలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభ పివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి. వరదయ్య అధ్యక్షతన జరుగగా, ముఖ్య అతిథిగా సామాజిక సినీ నటుడు, దర్శక నిర్మాత ఆర్. నారాయణమూర్తి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్య, ఐఎఫ్.టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎం.శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర నాయకులు తుడుం.వీరభద్రం, కుమారి పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. 6వ, తారీఖున ప్రతినిధుల సభ తొలి పలుకులు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆహ్వాన సంఘం అధ్యక్షులు సి.బాబురావు, ప్రారంభోహన్యాసం ప్రముఖ సామాజిక విశ్లేషకులు, హక్కుల నాయకులు ప్రొఫెసర్ జి. హరగోపాల్, ఇతర రాష్ట్రాల సౌహార్ధ ప్రతినిధుల సందేశాలుంటాయని ఆయన తెలిపారు.ఈ మహాసభలో యువతి, యువకులు, మేధావులు ప్రజా స్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు శనివారం హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఆయన అభిమానులు సామ్రాట్ వద్నాల, మేకల అక్షయ్ కుమార్, జడల ప్రదీప్, మల్లికాంబ మనోవికాస కేంద్రం ఫౌండర్ బండా రామలీల, ఈసీ మెంబర్ కోడం కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆరేపల్లిలో కళాభారతి స్వర్ణోత్సవాలు



నవతెలంగాణ-హన్మకొండ

కళాభారతి సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో సంస్థ 50ఏళ్లపూర్తిచేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను జరుపుకునే భాగంలో బలగం సినిమా కళాకారులు రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని సంస్థ అధ్యక్షులు బుద్దే సాంబయ్య తెలిపారు. శనివారం కళాభారతి సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కళాభారతి సంస్కృతి సంస్థ 1971లో స్థాపించి ఇప్పటివరకు నిరంతరం సాంఘిక సామాజిక సంస్కృతిక సందేశాత్మకమైన నాటకాలను ప్రదర్శిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సంస్థ గౌరవ అధ్యక్షులు రామోజీ సుందర మూర్తి, ప్రధాన కార్యదర్శి సిందే రవీందర్రావు, బుద్దే గోపాల్, జనగాం కుమారస్వామి, మెరుగు నర్సయ్య పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి



నవతెలంగాణ-వరంగల్

బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. వరంగల్ జిల్లా మట్టెవాడ,గంగాదేవి పల్లి లో వేరువేరుగా ప్రభుత్వ పాఠశాలలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి హాజరై మాట్లాడారు.బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమము చేపట్టడం జరిగిందన్నారు. శనివారం నుండి ఈ నెల 17 వరకు, అదేవిధంగా ఈనెల 3 నుండి 9 వరకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్‌లో ప్రతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు ప్రజాప్ర తినిధులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమన్వయం చేసుకొని ఆయా పాఠశాల పరిధిలో ఇంటింటా ప్రచారం ద్వారా విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయవలసి ఉంటుందన్నా రు. ఈ కార్య క్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ని 645 ప్రభుత్వ పాఠశాలల సిబ్బంది ఇంటింటి ప్రచారం లో పాల్గొని 385 మంది బడి ఈడు పిల్లల ను గుర్తించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సుభాష్ గంగాదేవి పల్లి సిబ్బంది తో పాఠశాల సిబ్బందితో కలిసి ఇంటింటా ప్రచారంలో పాల్గొనడం జరిగిం దన్నారు. ప్రభుత్వం కల్పించే వసతులైన ఇంగ్లీష్ మీడియం ద్విభాషా పాఠ్యపుస్త కాలు డిజిటల్ విద్యా నాణ్యమైన విద్య బోధనలను గూర్చి తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర మత్స్యకారుల ఫెడరేషన్ చైర్మన్‌ను తొలగించాలి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర మత్స్యకార ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ను ఆ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల యువజన రీసెర్చ్ స్కాలర్స్ బీసీ-ఏ ఐక్యకులాల సాధన సమితి డిమాండ్ చేసింది. శనివారం సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో అధ్యక్షులు గైని రవీందర్ ,ప్రధాన కార్యదర్శి గణేష్ ,సాయిబాబాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వైర్పవించి 9 ఏళ్ల విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా గంగపుత్రులకు బెస్తలకు బీసీఏ ఐక్యకుల వేదికకు సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర మత్స్యకార ఫెడరేషన్ చైర్మన్‌గా పిట్టల రవీందర్‌ను ఎంపిక చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే పిట్టల రవీందర్ ను పదవి నుంచి తొలగించకపోతే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కి బీసీఏ కులాల విద్యార్థులు యువజనల లక్ష ఉత్తరాల ఉద్యమం మొదలుపెడుతామని అన్నారు.

మండలంలో ప్రారంభమైన బడిబాట



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశం మేరకు మండల కేంద్రం వేలేరుతో పాటు వివిద గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల్లోని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతి నిధుల, పాఠశాల యాజమాన్య కమిటీల సహకారంతో బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ నెల 3 నుండి 17 వరకు బడిబాట కార్యక్రమము కొనసాగనుంది. కార్యక్రమంలో బడిఈడు పిల్లలు ప్రభుత్వబడులలో చేరేలా ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్య కమిటీల సహకారంతో అవగాహన కల్పించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న సదుపాయాలను వివరించనున్నారు. ఎంపీఎస్ వేలేరు హెచ్ఎం బి.లీలాబాయి, ఉపాధ్యాయులు సుజాత, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల పెంపులో భాగంగా ఇంటింటిని సందర్శించారు. మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల కన్నారం హెచ్ ఎం హున్యానాయక్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ ఎమ్మెన్వో మహేష్‌నాయక్ చేతులమీదుగా బడిబాట కరపత్రం ఆవిష్కరణచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వడదెబ్బతో యువ రైతు మృతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

వ్యవసాయ పనుల ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో వడ దెబ్బతో ఓ యువ రైతు మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పరకాల రాజు (38) శనివారం ఉదయం వ్యవసాయ బావివద్దకు పని నిమిత్తం వెళ్లి ముగించుకొని వస్తుండగా ఎండదెబ్బతో ఒక్కసారిగా వాంతులు, విరోచనాలు కావడంతో గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మతి చెందాడు, మతునికి భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

భూ తగాదాలపై కేసు నమోదు : ఎస్సై

నవతెలంగాణ-చెన్నారావుపేట

భూ తగాదాలు మనసులో పెట్టుకొని దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు అయినట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఈర్య తండా గ్రామానికి చెందిన అజ్మీర రవి భార్య పిల్లలతో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అతని సోదరుడు అజ్మీర రంజాన్ భార్య మంగమ్మ భూమితగాద విషయాన్ని మనసులోపెట్టుకొని రవి భార్యపై రాళ్ల కర్రలతో దాడికి పాల్పడి బలంగా కొట్టడంతో గాయాలైనట్లు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

ఏర్య తండాకి చెందిన అజ్మీర రవి దరఖాస్తు ఏమనగా వీరి అన్నగారైన అజ్మీర రామ్ దాస్, వదిన మంగమ్మ భూమి తగాదా మనసులో పెట్టుకొని మేము ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో రాళ్ళు, కర్రలతో కొట్టగా నా భార్యకు తల పైన గాయాలు అయినవి అని దరఖాస్తు ఇవ్వగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినైనది. అని చెన్నారావుపేట ఎస్సై తెలిపినారు.

ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన బోయినపల్లి కిషన్ రావు, తిరుపతి రావులకు చెందిన పశుగ్రాసంతోపాటు, సుమారు 30 వేల విలువ చేసే లేగ దూడ సైతం మంటల్లో ఖాళీ చనిపోయింది. సుమారు అతనికి 50 వేల రూపాయల నష్టం వాటిల్లినట్టు తెలిపాడు. కష్టపడి పశువుల కోసం వరి కట్టలు కట్టించి దాసి ఉంచానని ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 100 కట్టల పశు గ్రాసం పూర్తిగా కాలిపోయింది అన్నారు.

రైతుకు గిట్టుబాటు ధర అందించండి

నవతెలంగాణ-నెక్కొండ

రైతు వేదికల్లో రైతు దినోత్సవం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తున్నందుక రైతులకు రుణమాఫీ చేసినందుకా, రైతులకు వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీలు ఇస్తున్నందుక రైతులు పండించిన పంట అకాల వర్షాల కారణంగా నష్టపోతె పంట నష్ట పరిహారం ఇస్తున్నందుక.ఒకే ఒక్క రైతు బంధు ఇస్తూ ఇవన్ని బంద్ చేసిన ఘనత మన రైతు భాంధవుడు కెసిఆర్ ది. ఇంకా చాలా చోట్ల సొసైటీకి అమ్మె రైతుల వద్దు కల్లాలలోనే ఉన్నాయి. మరి ఎందుకో ఈ సంబరాలుఅని మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం రైతులదగ్గర ఉన్న తడిసిన ప్రతి గింజని ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనాలని కోరారు.

వేధించిన బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి





నవతెలంగాణ-మట్టెవాడ

తమకు న్యాయం చేయాలని గత ఐదు నెలలుగా ఆందోళన చేస్తున్న మహిళా మల్ల యోధులకు మద్ద తుగా ఈనెల 5వ తేదీన దేశ వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం జాతీయ కమిటీ చ్చిన పిలుపును జయప్రదం చేయాలని ఎస్ కే యం నాయకులు రాచర్ల బాల రాజు పిలుపునిచ్చారు. శనివారం శివ నగర్ లోని సిపిఐ తమ్మెర భవన్ లో నాయకులు వీరగొని శంకరయ్య అధ్యక్షతన రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు బిజెపి పార్లమెంట్ సభ్యుడు అయిన బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ మహిళా మల్ల యోధులను లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అతనిపై చర్య తీసుకోకుండా కాపాడుతున్నదని ఆయన విమర్శించారు ఏప్రిల్ 23 నుండి మహిళా మల్లయోధులు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన కార్యక్రమం చేపట్టారని నేటికీ 40 రోజులు దాటినా బిజెపి ప్రభుత్వం కలియుగ దతరాష్ట్ర పాలన సాగిస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు.మోడీ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు భేటీ పడావో ఏమో కానీ భేటీ బచావో ఎక్కడ అమలు అవుతుందని ఆయన ప్రశ్నించారు.

నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ సాక్షిగా అంతర్జాతీయ ఒలంపిక్స్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన మహిళా మల్ల యోధులను ఢిల్లీ పోలీసులచే క్రింద పడేసి ముఖాలపై తమ బూటు కాళ్లతో తొక్కించిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మహిళల పట్ల ఉండే గౌరవాన్ని ఈ సంఘటన తెలియజేస్తుందని, మహిళలోకాన్ని కించపరిచే మనుధర్మ మనుధర్మ శాస్త్రం ను అమలు చేస్తున్నదని ఆయన విమర్శించారు.

హత్యలు దోపిడీలు దొంగతనాలు చేసినవారే నేడు బిజెపి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు గా అధికారం వెలగబెడుతున్నారని ఆయన అన్నారు. మహిళా మల్లయుదులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వమును ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీన వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు.

ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘాల నాయకులు ఎండి ఇస్మాయిల్, చిర్ర సూరి ,ఓదెల రాజయ్య, ఎండి పాషా, యాకుబ్ లతోపాటు సంగి ఎలేందర్, లాదెళ్ల శరత్, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

హనుమకొండ : భారత రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ బూషన్ సింగ్ ను అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి మాట్లాడారు. గత 49 రోజులుగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వాళ్ల పోరాటాన్ని అణిచివేయాలని చూడడం సిగ్గుమాలిన చర్య అన్నారు, బిజెపి ఎంపీని రక్షించేందుకే ప్రభుత్వం ఇప్పటివరకు అరెస్టు చేయలేదన్నారు, ప్రపంచ స్థాయిలో క్రీడల్లో దేశాన్ని ప్రతిష్టలు కాపాడేందుకు, పతకాలు తీసుకొచ్చిన వారి మీద లైంగిక వేధింపులు పాల్పడడం సిగ్గుచేటని బేటి బడావో బేటి బచావో అంటే మహిళలపై లైంగిక వేధింపులేనా అని ప్రశ్నించారు. ఉన్నత స్థాయిలో ఉన్న ఎంపీ ఈ రకంగా క్రీడాకారులపై వేధింపులకు పాల్పడితే వాళ్లకు రక్షణ లేదని అన్నారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రేజర్లకు రక్షణ కల్పించాలని, బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్టు చేసి, ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల విజయకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ చిలక జంపన్న, డివైఎఫ్ఐ నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, అనంతగిరి దేవేందర్, బుస్సా పద్మాకర్, సతీష్‌లు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్‌టీపీని పరిశీలించిన జీడబ్ల్యూఎంసీ కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

బల్దియా నిర్వహిస్తున్న మానవ వ్యర్థాల శుద్దీకరణ కేంద్రాన్ని నీ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ప్ర స్తుతం ఉన్న ఎఫ్ఎస్‌టీపీకి అనుబంధం గా 150 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మిస్తున్న కేంద్రాన్ని కమీషనర్ పరిశీలించారు. నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయా లని ఇంజినీరింగ్ అధికా రులను ఆదేశించారు. అనంతరం ప్రస్తుతం 15 కేఎల్‌డీ సామర్థ్యంతో కొనసాగుతున్న ప్లాంట్‌లో కమీషనర్ పర్యటించి ఎరువుగా మారే ప్రక్రియను నిర్వాహక్కులను అడిగి తెలుసుకున్నారు. సెప్టిక్ ట్యాంక్ వాహనాలకు జీపీఎస్ సిస్టమ్ ఏర్పాటు చేయడం ద్వారా మలాన్ని నిర్మానుష్య ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నియంత్రించవచ్చునని, ఇందుకోసం ముఖ్య అరోగ్యాధికారి, ఎలక్ట్రికల్ ఈఈలు సమన్వయంతో వాహనాలకు జీపీఎస్ వ్యవస్థ ను ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు. ఈ సందర్భం గా సెప్టిక్ ట్యాంక్‌ల నమోదు రిజిష్టర్ ను కమీషనర్ పరిశీలించారు.10 కేఎల్ డీ సామర్థ్యం తో జియో ట్యూబ్ టెక్నాలజీతో నిర్వహించబడుతున్న ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకొని ఏర్పడ్డ మెన్యూర్ ను బల్దియా ద్వారా నిర్వహించే నర్సరీలలో మొక్కల పెంపకానికి, రైతుల అవసరాలకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. అంతకు ముందు ఉర్సు గుట్ట వద్ద 5 ఎంఎల్‌డీ కెపాసిటీ తో నిర్వహిస్తున్న సీవేజి ట్రీట్మెంట్ ప్లాంట్ ను కమీషనర్ పరిశీలించి,ప్లాంటు నిర్మాణం పూర్తయినక్రమంలో ప్రారం భోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ సంజయ్ కుమార్,స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి ,సైట్ ఇంజనీర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో సమ్మయ్యకు ఉత్తమ సామాజిక కార్యకర్త ప్రశంసా పత్రం



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించగా ఈ ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుం డ్రపల్లి గ్రామ నివాసి సామాజిక కార్యకర్త వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత జీవవైవిద్య అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య సా మాజికంగా చేస్తున్న స్వచ్ఛంద సేవను గుర్తించి జిల్లాస్థాయిలో ఉత్తమ సామాజిక కార్యకర్తగా గుర్తించి కలెక్టరు చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందాడు. ప్రతి వ్యక్తి సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని. కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎంపీ పసునూరి దయాకర్. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్. శాసనసభ్యుడు నన్నపనేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా గర్జనను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు



నవతెలంగాణ-నెక్కొండ

జూన్ 11న కొత్తగూడెంలో జరుగు సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నెల రోజులపాటు రాష్ట్రమంతటా ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించి భద్రాద్రి జిల్లా కొత్తగూడెం లో లక్ష మందితో భారీ మహాగర్జన సభను నిర్వహించడం జరుగుతుంది మతాల పేరుతో ఈ దేశంలో చిచ్చు పెడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు మోడీ హటావో దేశ్ బచావో అనే నినాదం తో సీపీఐ ఊరూరా పోరు యాత్రలతో పాటు అనేక ఉద్యమాలు నిర్వహించిదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చినా హామీలు తుంగలో తొక్కి ఏఒక్క హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి ప్రైవేటు శక్తుల వారికి అప్పనంగా కట్టబెట్టి వారి పల్లకి మోస్తూ ప్రజలను అగమ్యగోచరల్లో నెట్ వేస్తున్నారని రాష్ట్రంలో కేసీఆర్ పాలన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఇచ్చిన హామీలు ప్రజల చెంత చేరకుండా ప్రజా ప్రతినిధులే అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. అయినా కొట్లాడి తెచ్చుకున్నా తెలంగాణ రాష్ట్రం కొంత మంది చేతుల్లో బందీ ఐపోయిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలి అంటే పాలకుల మెడలు వంచాలంటే కమ్యూనిస్టుల ప్రాతినిథ్యం చట్టసభల్లో ఉండాలని అందుకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రజా గర్జన పేరుతో నిర్వహించే బహిరంగ సభను కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని లక్షలాదిగా తరలివచ్చి మహా గర్జనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేర్గు మల్లయ్య మైదం యాకయ్య ముడుసు లక్ష్మి నరసింహా స్వామి బక్కి నర్సయ్య సింగం వెంకటలక్ష్మి ఎండి రఫియా ఎండి అఫ్జల్ భోగి వెంకన్న నిమ్మ లచ్చమ్మ మోగపోతుల సావిత్ర బానోత్ సుమన్ వెంకన్న రజిత సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు సరే .. పంట నష్టపరిహారం ఇవ్వండి

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ ఆవిర్భవ ఉత్సవాలకు ముందు ముఖ్యమంత్రి ప్రకటించిన పంట నష్టపరిహారం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో వెయ్యాలని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 2 నుండి 20 రోజులపాటు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడమే కాకుండా వందలకోట్ల రూపాయలు ఖర్చు చే యడానికి కేటాయింపులు చేశారు అకాలవర్షంతో నష్టపోయిన రైతులకు వారంలో నష్ట పరిహారం ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి జిల్లాల్లో ప్రకటించి రెండు నెలలైందని ఇంతవరకు నష్టపరిహారం గురించి మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడడం లేదన్నారు రైతులకు పరిహారం ఇవ్వడానికి లేని డబ్బులు సంబరాలకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కంట్లో కన్నీళ్లు గుండెల్లో బండెడు బాధతో ఉన్న రైతులు సంతోషంగా ఉత్సవాలలో ఎలా పాల్గొంటారని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం రైతులు మొక్కజొ న్న రైతులు నెలలో తరబడి పడిగాపులు కాస్తున్నారని వర్షాలు తడిసిపోతుంటే ఆందోళన చెందుతున్నారని రవాణా లేక రైతులు ఆర్థివసపడుతుంటే ఉత్సవాలు ఎలానిర్వహిస్తారని నిలదీశారు. ముందే నష్టపరియంతో దాన్యం మొక్కజొన్న పం టలు మొత్తం కొనుగోలు చేయాలని, ఈ సంబరాల్లోనే రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

నేడు నర్సంపేటలో ఎంసీపీఐ(యు) భారీ ప్రదర్శన



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో వర్గ సామాజిక జమిలి పోరాటాలను విస్తృత పరిచేందుకే ఎంసిపిఐ (యు) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4,5,6 తేదీల్లో నర్సంపేటలో జరుగుతున్నాయని ఎంసీపీఐ (యు) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి గోవర్ధన్‌రాజ్, కమిటీ సభ్యులు అజయ్ కుమార్ ప్రేమలత నాగమణి సుధీర్ కళ్యాణి అనూష రేణుక వెంకటేష్ చిన్నస్వామి పెద్దస్వామి పేర్కొన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4న నర్సంపేట పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి పాత రామ్ రాజ్ టాకీస్ గ్రౌండ్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ కేరళ ప్యానల్ స్పీకర్, ఎమ్మెల్యే కామ్రేడ్ కేకే రేమా పాల్గొంటారని తెలిపారు.

కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాల మూలంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు కనీస అవసరాలు తీర్చుకోలేని పేదల సంఖ్య దారుణంగా పెరిగిందని ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికారాన్ని కాపాడుకోవాలని మతోన్మాద బీజేపీ నియంతత్వ బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూన్ 4న జరగబోయే బహిరంగ సభ ప్రదర్శన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

మన అగ్రిటెక్ సేవలు అభినందనీయం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతులను సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల నుండి ఆధునికత వైపు మళ్లించేందుకు మనఅగ్రిటెక్ చేస్తున్న సేవలు అభినందనీయమని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం వరంగల్ వ్యవసా య మార్కెట్ లోని మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో జరిగిన రైతు దినోత్సవ వేడుకలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా రైతులకు నూతన ఆధునిక పరికరాలు ఎక్స్పో ద్వారా పరిచయం చేస్తూ రైతులతో లక్కీ డ్రా స్లిప్స్ వేయించి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి లతో డ్రా బాక్స్ నుండి లక్కీ డ్రా స్లిప్స్ తీయించారు. అనంతరం విజేతలను ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పరికరాలు ఉపయోగించడం వల్ల తక్కువ ఖర్చుతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించిన మన అగ్రిటెక్ ఎండి పాషికంటి రమేష్ రైతులపై ప్రేమతో వారికి ఆధునిక వ్యవసాయ పరికరాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక రాయితీతో ఆధునిక వ్యవసాయ పరికరాలు అందించడం గొప్ప విషయం అన్నారు.

చాకిరేవు బతుకులో ఎలాంటి మార్పు రాలేదు



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణవ చ్చాక జీవితాలు మారుతాయ ని ఊహించాము కానీ చాకిరేవు బతుకుల్లో ఎలాంటి మార్పులు రాలేదని రజక సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో రజక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వత్తిదారులకు ఆర్థిక సహాయంగా 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగలేరని అందుకు ఎస్సీ జాబితాలో లేకపోవడమే కారణమని తక్షణమే రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోడిపుంజుల చంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షులు గోపి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి, ఈస్ట్‌జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, ఉల్లెంగుల యాకయ్య, మచ్చ వెంకన్న, మచ్చ నీలయ్యా, మచ్చ ఉప్పలయ్య, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మేము ఫేమస్ చిత్ర యూనిట్ బృందం సందడి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేము ఫేమస్ చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినిమా డైరెక్టర్ హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ సినిమా విడుదలై 9 రోజులు గడుస్తున్నా ప్రేక్షకులు ఏమాత్రం తగ్గకుండా ఆదరిస్తున్నారని తెలిపారు. నూతన తారాగణంతో, నూతన టెక్నీషియన్స్‌తో తెరకెక్కించిన ఈచిత్రం మంచి విజయం అందుకుందని అన్నారు. హీరోయిన్ శార్య మాట్లాడుతూ వరంగల్‌కు రావడం ఆనందంగా ఉందని ఇక్కడ ప్రజలు ఆదరిస్తున్న తీరు తనకి ఎంతో నచ్చిందని అన్నారు.

విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని టి.సోమారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ఏషబోయిన చేరాలు కు చెందిన ఒక గొర్రె, రెండు మేకలు శనివారం కరెంట్ వైరు తెగి మతి చెందాయి.దీంతో బాధితునికి రూ.35 వేలనష్టం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన చేరాలుకు ప్రభుత్వంపరిహారం అందించి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, నాయకులు జంగిలి బాబు, స్థానికులు కోరుతున్నారు.

నేడు జెడ్పీ చైర్‌పర్సన్ పర్యటన

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని కొప్పుల, శాయంపేట గ్రామాలలో నిర్వహించనున్న పోలీసు శాఖ సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమాలలో వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

మంత్రి హరీష్‌రావు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా నేడు వారి స్వగహంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారి వెంట దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ యాదవ రెడ్డి, రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ ఎస్పీ కెఆర్.నాగరాజుకు ఆత్మీయ ఘన సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ

గత 34 సంవత్సరాలుగా ఎస్ఐ స్థాయి నుండి ఎస్పీ వరకు ఎదిగి జాతీయ పోలీస్‌మెడల్ సాధించిన ఘనత కె.ఆర్‌నాగరాజు దక్కుతుందని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం మాల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ పల్లా రవీందర్‌రెడ్డి భవనంలో ఘనసన్మానం జరిగినది. ఈ ఆత్మీయ స మ్మేళనానికి కన్వీనర్ మర్రి ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ ఆత్మీయ సన్మాన గ్రహీత మాజీ పోలీస్ కమిషనర్ కెఆర్.నాగరాజు మాట్లాడుతూ ఈ సన్మానం నాకెంతో ఆనందాన్ని ఆత్మీయతను పంచిందని మీ మధ్య సన్మానం చేయించుకోవడం ఎంతో తృప్తినిచ్చిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో దళిత బహుజన సేవలో నిమగ్నం అవుతానని ఆయన హామీ ఇచ్చారు .ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, కో కన్వీనర్ డిఇ ఆనందం, డీబీఎఫ్అధ్యక్షుడు రౌతురమేష్, మొగిలయ్య పాల్గొన్నారు.

బొమ్మల్ల కట్టయ్య యాది సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ

దళిత రత్న ఉపాసక బొమ్మల్ల కట్టయ్య యాది సభ ఈరోజు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు హన్మకొండ జడ్పీ సమావేశ మందిరంలో జరుగుతుందని ఈ సభను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు వరంగల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల న్యాయమైన సమస్యలపై పరిష్కరించడంలో ముందుండి నడిపించిన బొమ్మల కట్టయ్య తాను జీవించినంత కాలం బాధ్యతతో మానవీయ విలువలతో కుటుంబం పట్ల సంఘం పట్ల ఎంతో బాధ్యతగా మెలిగి గొప్ప మానవతా వాదిగా పేరు తెచ్చుకున్నారన్నారు. కరీమాబాద్ లో వెలసిన వేగు చుక్క కట్టన్న కు జరిగే ఈ యాది సభకు విద్యార్థులు, మహిళలు ,మేధావులు, కవులు కళాకారులు మరియు సబ్బండ వర్గాల ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, జెడ్పీచైర్మన్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు తదితరులు హాజరవుతారని తెలిపారు.

కమిషన్ల కాంగ్రెస్ పార్టీ గ్రామాలకు చేసింది శూన్యం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోనికుదురుపల్లి గ్రామంలో మూడు కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం సగంలోని ఆగిపోయిందని కమిషన్ల కక్కుర్తితో ఈ పథకం ప్రజలకు పనికి రాలేదని, ఇక్కడి కాంగ్రెస్ నాయకుల 40 ఏళ్ల పాలనలో పెద్దంపేట నుంచి ముకునూరు వరకు బ్రాహ్మణ పల్లి బ్రిడ్జి లాంటివి ఒక్కటి కూడా పూర్తి కాలేదని, కేవలం నాలుగేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పుట్ట మధు పల్లె గ్రామాలను చెప్పుకోదగ్గరీతిలో అభివద్ధి చేశాడని బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ తలారి గట్టయ్య అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అటవీ శాఖ క్లియరెన్స్ లేకుండా చిన్న కాలేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని, ఈ పథకానికి కూడా పుట్ట మధు అటవీశాఖ క్లియరెన్స్ తెచ్చి పేద ప్రజల పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌నాయకులు బాలమల్లు, రవి సాగర్, మోతే సమ్మయ్య కన్నూరి గట్టయ్య, జీవన్, గోమాస కుమార్, సున్నారి రమేష్, దుర్గం రమేష్, అమరాజి శ్రీనివాస్, దుర్గం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తీశ్వర ఆలయంలో దీపాలంకరణ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రెండవ రోజు శనివారం ఆలయంలో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామ ఎంపీటీసీ రేవెల్లి మమత కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెన్నపు రెడ్డి వసంత ఆలయ ధర్మకర్తలు, భక్తులు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.



వ్యవసాయ రంగంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం









నవతెలంగాణ-వర్ధన్నపేట

రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వ్యవసాయ రంగంలో రైతులకు అండగానిలుస్తూ నేడు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలం కట్ర్యాల రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బంధు, రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పండించిన దాన్యాన్ని రైతుల కల్లాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యవసాయం దండగా అన్న నానుడిని నేడు పండుగ చెసిన రైతు బంధావుడు సీఎం కేసీఆర్‌గా పేర్కొన్నారు.

నా తెలంగాణ కోటి రత్నాల వీన అన్న మాటలను నిజం చేస్తూ నేడు రాష్ట్రంలో 2కోట్ల ఎకరాలను సాగులోకి తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి దక్కుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 79,642మంది రైతులకు తొమ్మిది విడతలలో 520కోట్ల 41లక్షల 21వేల రూపాయలు అందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్ లు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని 20 గ్రామాలను నాలుగు క్లస్టర్లుగా విభజించారు. అశోక్ నగర్, బుధరావుపేట, ఖానాపురం, ధర్మ రావు పేట గ్రామాలలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై రైతు దినోత్సవాన్ని విజయవంతం చేశారు. రైతులు భారీగా ర్యాలీ తీసి, టపాసులు పేల్చి, డప్పు వాయిద్యాల మధ్య రైతు వేదికలకు చేరారు. నాలుగు కస్టర్లకు గాను సుమారు 2490 మంది రైతులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశ అనంతరం రైతులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అశోక్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. వారు సమావేశంలో మాట్లాడుతూ గత పాలకులతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడేవారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతులకు రైతుబంధు, రైతు భీమా, ప్రకతి వైపరీత్యా పంట నష్టపరిహారాల వంటి కార్యక్రమాలను చేపట్టి రైతులకు అండగా ఉంటుందని అన్నారు. మండలంలో నీరు సమద్ధిగా లభించడంతో రైతులకు రెండు పంటలు పండుతున్నాయి అన్నారు. మండలంలో భూములు విలువ పెరగడానికి నీరు సమద్ధిగా ఉండడమే కారణమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజక వర్గంలో ఎంతో అభివద్ధి చేశానని తెలిపారు. రానున్న కాలంలో అభివద్ధి కుంటు పడకుండా కొనసాగాలంటే నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదం ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాని, ఎంపీ ఓ రవి, తహసిల్దార్ సుభాషిని, వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్, ఏఈఓ లు సంతోష్, సంధ్య, నాగమణి, ఏపీఎం సుధాకర్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, వైస్ వైసీపీ రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీలు బోడ పూలు భారతి, షేక్ శుభాన్ని మౌలానా, తదితర గ్రామ సర్పంచులు రాష్ట్ర ప్రవీణ్ కుమార్, శాఖమూరి చిరంజీవి, నన్ను శతి పూర్ణ చందర్, గొర్రె కవితా రవి లతోపాటు మిగిలిన గ్రామ సర్పంచులు, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి రంగంలో స్వర్ణ యుగం : గండ్ర జ్యోతి

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మూడేళ్లలో చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించారని, తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి రంగం స్వర్ణ యుగంలా మారిందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి, పెద్దకోడపాక, శాయంపేట గ్రామాలలోని రైతు వేదికలలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లపై జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సాధించిన పురోగతి, విజయాలను నెమరు వేసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో భూగర్భ జలాలు పెరిగాయని, పంట ఉత్పత్తుల దిగుబడులు పెరగడంతో గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. శాయంపేట మండలంలోని 13 హెక్టార్లలో పంట సాగు విస్తీర్ణం అయిందని, 24 గంటల నాణ్యమైన కరెంటు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం అందించడానికి రైతు బంధు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టాడని, రాష్ట్రంలో 65 లక్షల రైతులకు 65 వేల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నట్లు తెలిపారు. శాయంపేట మండలంలో 30 మందికి రైతు బీమా పథకాన్ని కోటి యాభై లక్షల నిధులు అందజేసినట్లు తెలిపారు. ఐదువేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి రైతు వేదిక నిర్మాణం చేపట్టి ఏఈఓ ల ద్వారా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులకు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే పదవులు వచ్చాయని అన్నారు.

బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయడంతో పంజాబ్ రైతులు పది నెలల పాటు ధర్నా చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నదని గుర్తు చేశారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకంలో ఎకరాకు 6000 అందిస్తుందని, అది కూడా కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకే అందజేస్తుందని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని, మక్కలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేస్తుందని, దీనిపై ముఖ్యమంత్రి, కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేస్తున్నారని తెలిపారు రైతాంగాన్ని ఆదుకోవడానికి పామ్ ఆయిల్ మొక్కలను సబ్సిడీపై అందజేస్తుందని తెలిపారు. హరితహారం కార్యక్రమం తో లక్షలాది మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 105 సీట్లతో సీఎం కేసీఆర్ కు హ్యాట్రిక్ విజయం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచులు బొమ్మకంటి సాంబయ్య, అబ్బు ప్రకాష్ రెడ్డి, కందగట్ల రవి, ఎంపిటిసిలు బాసాని చంద్రప్రకాష్, బత్తిని రజని, వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మరవి, స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఏవో గంగాజమున, ఏఈఓలు రాకేష్, శివకుమార్, స్టెల్లా, రజా, నాయకులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతుల సంబరాలు .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా రైతు సంబరాలు నిర్వహించారు. 19 గ్రామాలు ఐదు అనుబంధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో సైతం రైతులు ట్రాక్టర్లు ఎడ్లబండ్లతో సహా, కోలాట బందాలు పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ మారే పల్లి సుధీర్ కుమార్ , ఎంపీపీ మేకల స్వప్నలు హాజరయ్యారు.రైతు వేదికలో ఏఓ రాజకుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 60 సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు చేశాడని కొనియాడారు. మిషన్ కాకతీయ లో భాగంగా చెరువుల పూడిక తీసివేశారు. అదేవిధంగా గతంలో 6 గంటల కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియకుండా ఉండేది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చామన్నారు. అదేవిధంగా భారతదేశంలోనే ఏ రాష్ట్రం లో లేని విధంగా, రైతులకు ఎకరాకు పదివేల రూపాయల రైతుబంధు అందిస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు కుటుంబానికి వారం రోజుల్లో ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. అదే కాకుండా రైతులకు రుణమాఫీ చేస్తున్నామన్నారు. రైతుల కోసం ఇంకా ఏదైనా చేయాలనే తాపత్రయంతో, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండు పంటలకు సరిపడా నీరు అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కడారి రాజు, పూర్వ అధ్యక్షుడు బూర్గుల రామారావు, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, పో రెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి ,టి అర్ ఎస్ మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, రైతు వేదిక మాజీ కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్, చింతల పల్లి ఎంపీటీసీ బోకురి రజిత రవీందర్, సర్పంచ్ రమ తో పాటు, ప్రభుత్వ అధికారులు, వివిధ గ్రామల నుండి వచ్చిన రైతులు, బి అర్ ఎస్ నాయకులు పాలుగొన్నారు. అనంతరం రైతులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ అభివద్దే లక్ష్యంగా పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని మండల రైతు కో ఆర్డినేటర్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో రైతులతో కలిసి ఎడ్ల బండ్ల పై ర్యాలీలో రవీందర్,తహసీల్దార్ సురేష్ కుమార్,జడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సావురే కమల,రైతు కో ఆర్డినేటర్ రాయరాకుల రవీందర్,ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో అయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతందని అన్నారు. ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి అగ్రంపహాడ్ జాతర చైర్మన్ గుండెబోయిన రాజన్న గౌడ్,వ్యవసాయ అధికారి యాదగిరి,సర్పంచ్ లు ఎన్కతాళ్ళ విజయ హంసాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని నీరుకుల్ల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఎంపీపీ మార్క సుమలత మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అందించాని పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.రైతులకు పెట్టుబడుల నుండి మొదలు పెడితే ఉచిత విద్యుత్ వరకు ఎన్నో ఉచితాలను అందించి రైతన్నల అభివద్ధి కోసం పాటు పడుతుందని అన్నారు. రైతులు ప్రభుత్వానికి అండగా ఉండాలని అప్పుడే మరిన్ని సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని కోరారు. ఈ సదస్సులో ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు ఆర్షం వరుణ్ గాంధీ,సర్పంచ్ అర్షం బలరాం, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి,జిల్లా సర్పంచ్‌ల ఫోరం నాయకులు మచ్చిక యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

దామెర : మండలంలోని పసరుగొండ, పులకుర్తి, దామెర ,ఒగ్లాపూర్ రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఒగ్లాపూర్ లోని రైతు వేదికలో తక్కలపాడు సర్పంచ్ బింగి రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణకు ముందు వ్యవసాయము సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నాడు ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని అన్నారు .కరెంటు 24 గంటలు ఇస్తూ దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ముస్తాలపల్లి సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వము రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు అందిస్తూ రైతుబంధు, రైతు బీమా నాణ్యమైన విత్తనాలను అందిస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రైతులకు వెన్నుదన్నుగా కేసీఆర్ ప్రభుత్వం ఉంటు రాష్ట్ర రైతాంగానికి లేని సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నాగరాజు, ఏపీవో శారద, దాడి మల్లయ్య, దాడి రమేష్ రైతు సమన్వయ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, తదితర నాయకులు మహిళలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతన్నల ఉత్సవ ర్యాలీ

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ నెలలో 21 రోజులపాటు నిర్వహించ తలపెట్టిన దశాబ్ది ఉత్సవ నిర్వహణలో శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులలో నల్లబెల్లి క్లస్టర్ గ్రామాలైన లే%శీ%కాలపల్లి, నందిగామ, రేలకుంట, కొ0డైలుపల్లి గ్రామ రైతులతో రైతన్నలుఎడ్లబండ్లను కట్టి ఉత్సవ ర్యాలీని నిర్వహించి స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించి రైతులను ముందుకు తీసుకెళ్లిందో జెడ్పిటిసి పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ మురళీధర్ రావు, ఉన్నత అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దూలం మంజుల, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, రైతు సమన్వయ సమితి మండల సభ్యులు గోనెల పద్మ నరహరి, ఏవో పరమేశ్వర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ముచింపుల, నారక్కపట, కన్నారావుపేట, మేడపల్లి రాంపూర్ గ్రామాలలోని రైతు వేదికలలో రైతులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వం చేసిన కషిని గురించి వివరించారు.

ఐనవోలు : రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగానిలుస్తూ నేడు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండలం కొండపర్తి రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బందు, రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పండించిన దాన్యాన్ని రైతుల కల్లాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యవసాయం దండగా అన్న నానుడిని నేడు పండుగ చెసిన రైతు బంధావుడు సీఎం కేసీఆర్ ని పేర్కొన్నారు. నా తెలంగాణ కోటి రత్నాల వీన అన్న మాటలను నిజం చేస్తూ నేడు రాష్ట్రంలో 2కోట్ల ఎకరాలను సాగులోకి తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 79,642మంది రైతులకు తొమ్మిది విడతలలో 520కోట్ల 41లక్షల 21వేల రూపాయలు అందించినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా నందనం, పంతిని, వనమాలకానిపర్తి, ఐనవోలు మండల క్లస్టర్ రైతు వేదిక భవనం వరకు మండల రైతులతో ర్యాలీగా వెళ్తున్న ఐనవోలు ఎంపీపీ మార్నేని మధుమతి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్ లు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా రైతు దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట : అట్టహాసంగా జరగాల్సిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి మండల రైతులు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల ఆయా శాఖల అధికారులు పార్టీ నాయకులు పోటీపడి డ్వాక్రా సంఘం మహిళలు రైతు పాత్ర పోషిస్తూ . వివో ఏలు, సీసీలు జన సమీకరణ చేయడంతో పాటు శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. చెన్నారావుపేట రైతు వేదికలో ఏవో సూర్యనారాయణ, ఏ ఈ ఓ స్మిత, ఎంపీడీవో భారతి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్, ఆర్డిఓ శ్రీనివాసులు, తహసిల్దార్ బన్సీలాల్, ఉప్పరపల్లి రైతు వేదికలో ఏఈఓ వినయ్, ఎం పీ డీ వో భారతి, అమీనాబాద్ రైతువేదికలో ఏఈఓ సంపత్ ,నోడల్ అధికారి, జల్లి రైతు వేదికలో ఏఈఓ రఘుపతి, నోడల్ అధికారి ఆధ్వర్యంలో రైతులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో గడిచిన తొమ్మిది సంవత్సరాలు చేపట్టి ప్రగతిని ప్రాజెక్టుల వివరాలను వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో జరిగిన ప్రగతిని ముఖ్యమంత్రి సందేశాన్ని ఏఈవోలు రైతులకు చదివి వినిపించారు. అనంతరం రైతులతో కలిసి అధికార పార్టీ నాయకులు ,అధికారులు సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజేందర్, జడ్పిటిసి పత్తి నాయక్, పంచాయతీ కార్యదర్శులు, జెడ్పి కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, ఆర్ బి ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుండే మల్లయ్య, మాజీ జెడ్పిటిసి జున్ను తుల రామ్ రెడ్డి, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశబ్ది ఉత్సవాల్లో భాగంగా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామంలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య,నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్,మండల నాయకులు వాగ్యనాయక్,సర్పంచ్ లు ఎండీ పాషా, బొంపల్లి రాజేశ్వర్ రావు,ఎంపీటీసీ సుకన్య చెన్నారెడ్డి, కవితగోపినాయక్, గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం నెలకొల్పాలన్నదే కేసీఆర్ లక్ష్యమని సంగెం ఎంపిపి కందకట్ల కళావతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో రెండో రోజు రైతు దినోత్సవం శనివారం నిర్వహించారు.సంగెం క్లస్టర్ పరిధిలోని సంగెం, కుంటపల్లి, కొత్తగూడెం, గాంధీనగర్, చింతలపల్లి, కష్టానగర్, ఎల్గూర్ స్టేషన్, ఎలుగూరు రంగంపేట, బిక్కోజి నాయక్ తండా, తిమ్మాపురం,నర్సానగర్ గ్రామాల రైతులు ఎద్దుల బండ్లు, ప్రభ బండ్లు, ట్రాక్టర్ లతో అంబేద్కర్ సెంటర్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం సంగెం రైతు వేదికలో యంపిపీ కళావతి, జ్యోతిప్రజ్వల చేసి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు.

అనంతరం మండల రైతు సమన్వయ కమిటి కన్వీనర్ నరహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి కళావతి మాట్లాడుతూ తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వము దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు నిరవధికంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు, ఉచిత కరెంటు అందిస్తుందని అన్నారు.గతంలో రైతు ప్రమాదవశాతు మృతి చెందితే రూ.50వేలు ఎన్నో పైరవీల ద్వార ఎప్పుడో వచ్చేవని తెలంగాణ ప్రభుత్వంలో 5 లక్షల రూపాయలు 15రోజుల్లో రైతు అకౌంట్లో జమచేయ బడుతున్నాయని అన్నారు. ఎరువులు, విత్తనాల లోటే లేదని అన్నారు. మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కందకట్ల నరహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ తడిచిన ధాన్యాన్ని కూడ కొనుగోలు చేసి రైతులను ఆదుకొంటున్నారని అన్నారు. తెలంగాణ రాక ముందు 4 లక్షలు కూడ ధర చేయని భూములు ప్రస్తుతం 50 లక్షల వరకు తెలంగాణ ప్రభుత్వంలో పెరిగినాయని అన్నారు. రైతు బంధు, రైతు భీమాను అమలు చేసి కెసిఆర్ ఇంటికి పెద్దగా అండగా నిలిచాడని కొనియాడారు.

తహసిల్దార్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ధరణి వెబ్ సైట్ ద్వార రైతులకు రిజిస్ట్రేషన్ సులభతరం చేసారని అన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, ఎస్సై భరత్, తహసిల్దార్ ఎ రాజేశ్వర్ రావ్, వ్యవసాయ శాఖ విస్తరణాధికారి సమతా, ఉద్యానశాఖ అధికారి తిరుపతి రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, సర్పంచులు ఏకాంబరం,వాసం రజిత సాంబయ్య, ప్రభాకర్, వెంకటయ్య, శత్రు నాయక్,మోహన్,ఎంపిటిసిలు మల్లయ్య,పద్మశ్రీనివాస్, గ్రామ రైతు కో-ఆర్డినేటర్లు నూర వీరస్వామి,బొమ్మ వెంకటేశ్వర్లు,జీజుల సమ్మయ్య రైతులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

























విద్యార్థులకుపుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-గణపురం

వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జన్మదినం సందర్భంగా శనివారం సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ ఆధ్వర్యంలో గండ్రజ్యోతికి నోట్ బుక్కులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకలకు కేకులు కట్ చేసి అనవసరంగా డబ్బులు వధా చేసుకోవద్దని నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

ఆదివారం 4 జూన్ 2023

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దుద్దిళ్ళ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలోని ఇటీవల వివాహం అయిన పర్సవేణి లావణ్య-దేవేందర్, తుంగ మౌనిక-వెంకటేశ్‌ల, ఎడపల్లి గ్రామంలోని కుమ్మరి దేవరాజ్ - హసీనా వివాహ వివాహ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియశారు. బెగులూరులో పోలు మొండయ్యాలు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించారు.ఎల్కేశ్వరం గ్రామంలో ఉపసర్పంచ్ గాడిపెల్లి సమ్మయ్య ఫర్టిలైజర్‌షాపును సందర్శించి వ్యాపారం బాగా జరగాలని దీవించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ నూతన ఫర్టిలైజర్ షాపును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ మండల అధ్యక్షుడు ఎండి.అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కటకం అశోక్, బందెల సత్తెమ్మ జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాల్లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

















నవతెలంగాణ-వేలేరు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర దశబ్ది ఉత్సవాల సందర్భంగా మల్లికుదుర్ల , షోడశపల్లి, గుండ్లసాగర్ గ్రామాల నుండిఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించారు. వేలేరు మండలం లోని షోడాషపల్లి, పీచర, వేలేరు రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడు కెసిఆర్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను రాష్ట వ్యాప్తంగాఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.9 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చాటి చెప్పేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో విత్తనాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నాయని అన్నారు. రైతు భీమా పథకం ద్వారా పేద రైతులు చనిపోతే రూ.5 లక్షలు వస్తున్నాయని అన్నారు. గత 70 సంవత్సరాల కాలంలో ఎవరు చేయని అభివద్ధిని సీఎం కేసీఆర్ 9 సంవత్సరాల కాలంలో చేశారని అన్నారు. దేశంలో ఉద్యోగులకు ఎక్కడ లేని విధంగా అత్యధిక జీతాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఇస్తున్నారని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారని, మిషన్ కాకతీయ, హరితహారం, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఆసరా పింఛన్లు లాంటి ఎన్నో ప్రతీష్టాత్మకమైన పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.

ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూనియోజకవర్గంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాక ముందు ఘణపురంలోఎలాంటి అభివృద్ధి జరగలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అన్ని రంగాల్లో అభివద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవిని తణప్రాయంగా వదివేసినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 21 రోజుల పాటు ప్రగతి నివేదన యాత్ర తో పల్లెనిద్రలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని 55 రైతు వేదికల్లో రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక రైతు వేదికల్లో పంటలపై వచ్చే అనుమానాలు నివత్తి చేసే విధంగా ఏఈఓ లను, శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. జూన్ 2 నుండి 22 వరకు రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో వివిధ రకాల కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలనికోరారు.

వరంగల్ సీపీ రంగనాథ్ మాట్లాడు తూ తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత అద్భుతమైన అభివద్ధి సాధించిందని అన్నారు. గతంలో రైతులకు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆ సమయంలో పోలీసులను కాపాలాపెట్టి ఎరువులు పంపిణీ చేసేవారని అన్నారు. గతంలో 62 లక్షల ఎకరాల్లో వ్యవసాయం చేస్తే ఇప్పుడు 1.32లక్షల ఎకరాలు సాగవుతుందని అన్నారు. ధాన్యం ఉత్పాదకతలో దేశంలోనే తెలంగాణ 2వ స్థానంలో ఉందని అన్నారు. మిషన్ కాకతీయ, హరితహారం, కాళేశ్వరం ప్రాజెక్టులతో భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. ఇటీవలే పోలీసు శాఖ నిర్వహించిన సర్వేల్లో తెలంగాణలో రైతు ఆత్మహత్య లేవని తేలిందన్నారు. పోలీసు శాఖ రైతులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ లు చాడ సరిత, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, డీఏఓ దామోదర్ రెడ్డి,కేయూ వీ.సీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఏఓ పద్మ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట : జెడ్పీటీసీ

పర్వతగిరి : వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, రాష్ట్రంలో రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నాడని ఎంపీపీ కమల, జడ్పీటీసీ బానోతు సింగులాల్ అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, కల్లెడ, వడ్లకొండ, చౌటపెల్లి, శ్రీనగర్, ఏనుగల్లు క్లస్టర్ల లోని రైతు వేదికలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బందు, రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పండించిన దాన్యాన్ని రైతుల కల్లాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యవసాయం దండగా అన్న నానుడిని నేడు పండుగ చెసిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అన్నారు. కాగా ఆయా క్లస్టర్ల పరిధిలో రైతులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంహపంక్తి బోజనాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లు మేడిశెట్టి రాములు,పంతులు నాయక్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, డీసీవో సంజీవరెడ్డి, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో సంతోష్ కుమార్,ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏ ఓ ప్రశాంత్ కుమార్,పర్వతగిరి, చౌటపల్లి సొసైటీ చైర్మన్లు మనోజ్ కుమార్, దేవేందర్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంచ్ లు చింతపట్ల మాలతి,సంపెల్లి శోభారాణి, అమడగాని రాజు యాదవ్, గౌరారపు ఉమ,ధంశెట్టి సంధ్యారాణి, ఎంపీటీసీలు మోహన్ రావు, లావణ్య, భాస్కర్, కోల మల్లయ్య, మాడ్గుల రాజు, మహేంద్ర, ఏఈఓ లు రాకేష్,స్రవంతి,రవి, రాజేష్,చందులాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనతి కాలంలోనే వ్యవసాయరంగం అభివృద్ధి :
వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

రాయపర్తి : వ్యవసాయ రంగం అనతి కాలంలోనే అభివద్ధి చెందిందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మొరిపిరాల క్లస్టర్ రైతు వేదికలో ఏఓ వీరభద్రం, ఎంఈఓ నోముల రంగయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రైతులతో మాట్లాడారు.. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని వ్యాఖ్యానించారు. గతం కంటే 2014 సంవత్సరం తరువాత వ్యవసాయ రంగంలో సంచలమైన మార్పులు వచ్చాయని ప్రతి రైతు సంతోషంగా పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో 2014 సంవత్సరం కంటే ముందు 1లక్ష 75 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తే నేడు మూడు లక్షల పదివేల ఎకరాల్లో రైతులు పంట సాగు చేస్తున్నారని దానికి ముఖ్య కారణం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సాగునీరు, కరెంట్, రైతు బంధు వంటి సంక్షేమ పథకాలే అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ మోటర్లకు కనెక్షన్స్ 20 వేల ఉంటే ప్రస్తుతం 65 వేల కనెక్షన్స్ రైతులు తీసుకున్నారని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు రైతుల వ్యవసాయ రంగంలో ఎంతటి గణత సాధించారో అని అభివర్ణించారు. ఈ యాసంగి సీజన్ లో పండిన వరి ధాన్యం ఒక లక్ష మెట్రిక్ టన్నుల వచ్చాయని మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చేది ఉంది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13 వందల కోట్ల రైతు బంధు..100 కోట్ల రైతు భీమా అందించినట్లు వివరించారు. ఆయిల్ ఫామ్ పంట సాగుకు రాయపర్తి మండల ప్రజలు ఆసక్తి చూపెడుతున్నారు అని వ్యాఖ్యానించారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చు అని సూచించారు. రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి పంటల్లో మెలకువలను తెలుసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, అదనపు కలెక్టర్లు కోట శ్రీవత్స, అశ్విని తనాజీ వకాడే, ఏసీపీ శ్రీనివాస్ రావు, డిఆర్డీఏ పిడి సంపత్ రావు, వ్యవసాయ అధికారి ఉషా దాయల్, సర్పంచులు కుమారస్వామి, సుమతి యాదవ రెడ్డి, సరిత సజ్జన్, యాదమ్మ, కమలమ్మ వెంకన్న, శ్రీలత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవ వేడుక

మండలంలోని ఐదు క్లస్టర్లు ఉండగా ప్రతి రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రైతు వేదికలను మామిడాకు దోరణాలతో కొబ్బరి మట్టలతో అలంకరించారు. అధికారులు ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి విందు భోజనాలు చేశారు.

రాయపర్తి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, రైతు బంధం మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు ఆధ్వర్యంలో, పేర్కవేడు గ్రామంలోని సన్నూరు క్లస్టర్ రైతు వేదికలో ఎంపీడీఓ కిషన్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, కాట్రపల్లి రైతు వేదికలో ఎంపీఓ తుల రామ్మోహన్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, కేశవాపురం రైతు వేదికలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఏపీఎం అశోక్ ఆధ్వర్యంలల్లో రైతు దినోత్సవాన్ని కనుల పండగనిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పండుగలా వ్యవసాయం : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ రూరల్ : తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో వ్యవసాయాన్ని పండుగలు చేసేలా ఓ బహత్కర కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలో చేపడుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా రెండో రోజు రైతు వేదికల్లో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఏ ప్రభుత్వం ఏనాడు అమలు చేయని ఉచితంగా 24 గంటల కరెంటు తో పాటు రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు, రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా లాంటి సాహసోపేత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వ్యవసాయంలో పంటలు పండించేందుకు ఆనాడు రైతన్నలు కరెంటు కోసం కళ్ళల్లో ఒత్తులు ఏసుకుని ఎదురు చూసేవారని అలాంటి సమస్యలు, సాగునీటి సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో ఆ సమస్యలన్నిటికీ శాశ్వత పరిష్కారం కేసీఆర్ చూపారన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ రెండు పంటలు పుష్కలంగా పండించుకునేందుకు సాయంగా రైతుబంధు అందిస్తూ రైతు అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా రైతు బీమా అందించి ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, జెడ్పిటిసి సరోజన హరికిషన్, మాజీ సొసైటీ చైర్మన్ ఆవుల చంద్రయ్య, సర్పంచులు రావుల శ్రీలత ప్రసాద్, మాలోతు పూర్ణ, అరవింద్, సరోజ, తులసి వెంకన్న, ఉప సర్పంచ్ వీరభద్రం, యువ నాయకులు ఆవుల శ్రీనివాస్ ,కిషన్, వేణుగోపాల్, భాస్కర్, వీరేందర్, రైతుబంధు సమితి అధ్యక్షులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు. అలాగే అలంకానిపేటలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి ఎంపీటీసీల ఫోరం అధక్షులు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, రైతు సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం :
ఆత్మ జిల్లా చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్

హసన్‌పర్తి : రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆత్మ హనుమకొండ జిల్లా చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్ అన్నారు. మండలంలోని నాగారం రైతు వేదికలో శనివారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ అరుణ్ కుమార్, సుదనపల్లి సర్పంచ్ పెసరు శ్రీనివాస్, మండల అధ్యక్షులు బండి రజినీకుమార్, పీఏసీఎస్ చైర్మెన్ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సునీత, సర్పంచ్ తిరుపతమ్మ, సర్పంచ్ పూల, ఏఓ అనురాధ, ఏఈఓ సంధ్య, ఏపీఓ విజయ లక్ష్మి ఎస్సై విజయ్ కుమార్, ఇంచర్జ్ నోడల్ ఆఫీసర్ ఎండీ.బాద్రోధిన్, ఉప సర్పంచ్ లు, రైతు సమన్వయ సమితి పెంబర్తి గ్రామం ఇద్రసెనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

ఈనెల 3 నుండి 17 వరకు కార్యాచరణ

నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈనెల మూడవ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రభుత్వ బడులలో ప్రవేశాలు పెంచడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. బడిబాటలో ప్రధానంగా డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ చేయడం, ప్రభుత్వ బడుల సమీపంలో ఉన్న బడి ఈడు పిల్లల్ని గుర్తించి పిల్లల తల్లిదండ్రులను ఒప్పించి వారిని ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించి వారికి నాణ్యమైన విద్యను అందించడం, ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ సహకారం తీసుకోవడం, అంగన్వాడి సెంటర్లో ఐదు సంవత్సరం పూర్తి చేసిన పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా కషి చేయాలి, గ్రామ విద్యా రిజిస్టర్ రూపొందించడం, ఐదవ తరగతి ,ఏడవ తరగతి ,ఎనిమిదో తరగతి పూర్తి చేసిన పిల్లల్ని ప్రభుత్వ బడులలో 100శాతం చదివే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల నేతత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలి, ప్రతి పాఠశాల ఒక బ్యానర్, కరపత్రాల ద్వారా ప్రచారం చేసి బడిబాట విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలి. బడిబాటలో ప్రధానంగా ప్రవేశాల కోసం ప్రత్యేక కార్యక్రమం అన్ని గ్రామాలు మరియు హ్యాబిటేషన్ల లోఈనెల మూడవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు ఉదయము 7 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించాలి.

ఇక రెండవ విడత బడిబాట కార్యక్రమం పాఠశాలలు ప్రారంభమైన తర్వాత ఈనెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. 12న మన ఊరు మన బడి/మన బస్తి మనబడి పాఠశాలను అందంగా అలంకరించాలి పాఠశాలలో పండుగ వాతావరణం ఉండే విధంగా చూడాలి, పిల్లలచే రంగోలి కార్యక్రమం నిర్వహించి గ్రామ పెద్దల్ని తల్లిదండ్రులని ఆహ్వానించాలి. 13న ఫౌండేషన్ లిట్రసీ/తొలిమెట్టు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలి పాఠశాలలో ప్రత్యేక డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి. 14న సామూహిక అక్షరాభ్యాసం/బాల సభ, గ్రామంలోని తల్లిదండ్రులను గ్రామ పెద్దలను పాఠశాలకు ఆహ్వానించి పండుగ వాతావరణంలో అక్షరాభ్యాస నిర్వహించాలి. 15న విద్యార్థులకు ప్రత్యేక ప్రవేశాలు డ్రాప్ ఔట్స్ ను గుర్తించడం. 16న పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం గురించి ప్రత్యేక అవేర్నెస్ కార్యక్రమం, 17న బాలికా విద్య, కెరీర్ గైడ్ లైన్స్

బడిబాటలో విద్యార్థుల ర్యాలీ

సంగెం : బడిబయట పిల్లలు,ప్రైవేటులో విద్యనభ్యసించే పిల్లలు ప్రభుత్వ బడిలో చేరాలని మన ఊరు మనబడి పథకంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల కేంద్రంలోర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా సంగెం జెడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ కంప్యూటర్స్,ఎలక్ట్రిక్ ఫ్యాన్స్, కిచెన్, డైనింగ్ హాల్,టాయిలెట్స్, డిజిటల్ క్లాసెస్ అండ్ ఇంటరాక్టివ్ బోర్డ్స్ ద్వారా విద్యాబోధన చేయాలని ప్రభుత్వం నిర్ణయించి, కోటి రూపాయల వరకు వ్యయాన్ని వెచ్చించి వసతులు కల్పిస్తున్నందున ప్రభుత్వ పాఠశాలలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ శ్రీమతి కందగట్ల కళావతి నరహరి, సర్పంచ్ గుండేటి బాబు,ఎంపీటీసీ మల్లయ్య, ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





బడిబాట కరపత్రం ఆవిష్కరణ

ఐనవోలు : ఉడుతగూడెం పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రములు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెం నందు గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, అంగన్వాడి టీచర్ కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధిక, వార్డు మెంబర్ చిదురాల మమత, ఆశా వర్కర్ ఆరోగ్య, గ్రామస్తులు నరోత్తం రెడ్డి,మహేందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహణ ఏర్పాట్లు చేయగా, గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి పాఠశాలకు సంబంధించిన కరపత్రంను ఆవిష్కరించి, కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు పంచిపెట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ బడి ఈడు పిల్లందర్నీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, శీలం సరిత, తాళ్లపల్లి మంజుల, పరశువేని జ్యోతి, వార్డు మెంబర్లు పరుషవేణి అశోక్, ఉపసర్పంచి, మాడుగుల సాంబ రెడ్డి, వార్డు మెంబర్, గ్రామస్తులు కట్ల ప్రభాకర్ రెడ్డి, అమ్మ కమలాకర్, చాడ రవీందర్ రెడ్డి, చాడ శ్రీనివాసరెడ్డి, మాడుగుల అమత రెడ్డి, మామిడాల బుచ్చిరెడ్డి, మామిడాల శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మహిపాల్ రెడ్డి, ఆశా వర్కర్లు బొల్లారం వనిత, రజితలు, తౌటం లక్ష్మీ పంచాయతీ సెక్రటరీ శ్వేత, మహిళా సిఏ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమం మండలంలోని మహాదేవపూర్,సూరారం, కాలేశ్వరం రైతు వేదికలలో శనివారం రైతు దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా క్లస్టర్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాల నుండి రైతులను ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో ర్యాలీగా తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ ద్వారా 2014 నుండి 2023 వరకు జరిగినటువంటి ప్రగతిని రైతులకు వివరించడం జరుగింది ఈ కార్యక్రమంలో మహాదేవ్పూర్ రైతువేదిక మార్కెట్ కమిటీ చైర్మన్ మమత మనోహర్ సహకార బ్యాంకు చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి రైతుబంధు సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ (డిప్యూటీ సీఈవో), రఘువరన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతుబంధు సమితి సభ్యులు, మండల వ్యవసాయ అధికారి,ఎం ప్రభావతి సూరారం రైతు వేదికలలోసూరారం సర్పంచ్ లక్ష్మారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు రైతుబంధు సమితి సభ్యులు , రైతులు పాల్గొన్నారు.

కాలేశ్వరం రైతు వేదిక లో ఎంపీపీరాణి భాయ్ రామారావు, జెడ్పిటిసి,గుడాల అరుణ శ్రీనివాస్ కాలేశ్వరం దేవస్థానం చైర్మన్‌లింగంపల్లి శ్రీనివాసరావు కాలేశ్వరం సర్పంచ్ కాళేశ్వరం సర్పంచ్ వసంతం మోహన్ రెడ్డిఎంపిటిసి మమతా నాగరాజు వివిధ గ్రామాల సర్పంచులు మరియు ఎంపీటీసీలు, రైతుబంధు సమితి సభ్యులు , ఏఈఓలు ధర్మేంద్ర అర్చన సౌందర్య పాల్గొన్నారు, వినూత్న పద్ధతిలో, మరియు సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న, రైతులకు సన్మానించడం జరిగింది.

బీజేపీలో పలు పార్టీల నుండి చేరిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని రవి నగర్ గ్రామంలో బీజేపీలో మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీ లకు చెందిన సుమారు 25 కార్యకర్తలు భారతియ జనతా పార్టీ లో శనివారం చేరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరడం జరిగిందన్నారు రానున్న రోజుల్లో వివిధ గ్రామాల్లో మన పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు దిశగా మరియు భూపాలపల్లి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగిరే వేసేందుకు ప్రతి కార్యకర్త ఇప్పటినుండే కష్టపడి పని చేయాలని ఆమె అన్నారు భారతీయ జనతా పార్టీలో చేరినవారు పేరాల రాజు, రత్నాకర్ రావు, జనార్ధన్ రావు, మెరుపల్లి రాజు, భాగ్యమ్మ లక్ష్మి లింగన్న సుజాత భూక్యమ్మ మధుర అమ్మ స్వామి తదితరులున్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం బేగ్లూర్ గ్రామానికి చెందిన ఆకుల బుచ్చిరు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శనివారం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర నాయకులు, కాటారం చైర్మన్ శ్రీ చల్లా నారాయణ రెడ్డి ఆయన వెంట దుర్గ మల్లయ్య జిల్లల మల్లేస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం చేతకానితనం వల్లే రైతులకు కష్టాలు

దశాబ్ది ఉత్సవాలతో రైతులకు ఒరిగిందేమీ లేదు

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ చేస్తున్న దశాబ్ది ఉత్సవాలతో రైతులకు ఒరిగింది ఏమీ లేదని నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. ఒకవైపు తెలంగాణలో అకాల వర్షాల కారణంగా రైతులు కష్టాలపాలవుతుంటే బిఆర్ఎస్ ఆవిర్భావ ఉత్సవాలు చేసుకోవాటం సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్లలో ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ 6 నెలల పంటను నీటిపాలు చేశారని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేయకుండా దశాబ్ది ఉత్సవాలని బిఆర్ఎస్ ప్రచార కార్యక్రమాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. వర్షంతో తడిసి ధాన్యాన్ని చూస్తే గుండె తరుక్కుపోతుందని, వర్షాల కారణంగా చేతికి వచ్చిన ధాన్యం నీళ్ల పాలు అవుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. 15 రోజులుగా ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్లలో రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకునే నాధుడే లేడని, ప్రభుత్వం చేతకానితనం వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రచారం తప్ప సేవ చేసే తత్వం లేదని, ప్రజల కష్టాలను గాలికి వదిలేసి సంబరాలు జరుపుకోవడం విడ్డురంగా ఉందన్నారు. జెండాలు ఎగురవేసి సంబరాలు జరుపుకునే సమయం ఇది కాదని, రైతులకు సేవ చేసి రైతులు సంతోషంగా ఉన్నప్పుడే నిజమైన రైతు దినోత్సవం జరుపుకోవాలన్నారు.

పన్నుల సేకరణ వేగవంతం చేయండి

డబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో వేగం పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరం లో సర్కిళ్ల వారిగా పన్నులు, ట్రేడ్ లైసెన్స్, యూజర్ చార్జీల సేకరణ పై సంబంధి త అధికారులతో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.95.25 కోట్లపన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం రూ. 20.65 కోట్లలతో వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా సాధిం చాలని అన్నారు. ఆస్తి పన్నుతో పాటు వాటర్ టాక్స్, ట్రేడ్ లైసెల్స్ పై శ్రద్ధ వహించాలన్నారు.ప్రతి బిల్ కలెక్టర్ ల వారిగా పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, పక్షం రోజుల్లో పురోగతి సాధించని పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. మహా నగర పరిధి లో క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సిబ్బంది కొత్త గహా లను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ వేసి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేప ట్టాలని అన్నారు.సిటీజన్ చార్టర్ ను పటిష్ఠంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, ఆస్తి పేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త ఆసేస్మెంట్ తదితర విజ్ఞాపనలు వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరణ జరిగే విధంగా రెవిన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్ లు పర్యవేక్షించాలని అన్నారు.

ట్రేడ్ లైసెన్స్ ల సర్వే పూర్తయినందున వెంటనే రివైజ్ సర్వే డిమాండ్ నోటీసులు జారీ చేయాలన్నారు.అన్ని ఫంక్షన్ హాల్స్, షాపింగ్ మాల్స్ కమర్షియల్ దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ ఉండడంతోపాటు పన్నుల సేకరణ కూడా జరగాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఇంఛార్జి ఆదనపు అనిస్ ఉర్ రషీద్, ఉప కమిషనర్లు జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఎం హెచ్ ఓ జ్ఞానేశ్వర్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.